# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ శుక్రవారం, 05 - సెప్టెంబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 38 పేజీలు 08 వెల : 6/-


# బాధితుల్ని ఆదుకుంటాం

- శాశ్వత పరిష్కారం చూపిస్తా
- కామారెడ్డి జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- 100 ఏళ్ళలో రాని భారీ వరద కామారెడ్డి జిల్లాలో వచ్చింది
- కోడంగల్‌తో సమానంగా కామారెడ్డి అభివృద్ధి..
- ప్రతిపాదనలు సిద్ధం చేయాలి..
- వరద నష్టం పై పూర్తిస్థాయి అంచనాలను అధికారులు తయారు చేయాలి..
- వరద వల్ల నష్టపోయిన పంట పొలాలకు నష్టపరిహారం అందిస్తాం..
- కష్టాల్లో ఉన్న ప్రజలకు నాయకులు దగ్గరగా ఉండాలి

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి/బిక్కనూర్



100 ఏళ్ళలో రాని భారీ వరద వచ్చింది... ప్రజలను సంపూర్ణంగా ఆదుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం కామారెడ్డి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. గురువారం కామారెడ్డి జిల్లా పర్యటన నిమిత్తం తాడ్వాయి మండలం ఎర్రపహెడ్ హెలిప్యాడ్ కు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హన్మంతు, కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఏఎస్పి, చైతన్య రెడ్డి,ఘనంగా స్వాగతం పలికారు. పర్యటనలో ముఖ్యమంత్రి వెంట మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొన్నారు.కామారెడ్డి జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలతో లింగంపేట్ మండలంలో దెబ్బతిన్న లింగంపల్లి కురుదు బ్రిడ్జి, బుడిగిడ గ్రామంలోని దెబ్బతిన్న పంట పొలాలను కామారెడ్డి పట్టణం జి ఆర్ కాలనీ లో దెబ్బతిన్న రోడ్లు, ముంపుకు గురైన భవనాలను సీఎం పరిశీలించారు. జి ఆర్ కాలనీలో వరద ప్రవాహం వల్ల దెబ్బతిన్న 100 కుటుంబాలకు 11 వేల 500 రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించినట్లు అధికారులు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వరదల సమయంలో ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లడం వల్ల ప్రాణ నష్టం తగ్గిందని సీఎం తెలిపారు. కామారెడ్డి ప్రాంతంలో ప్రజా ప్రతినిధులు సమస్య రాగానే అందుబాటులోకి రావడం వల్ల నష్టం తగ్గిందని అన్నారు. వరద ముప్పు రాగానే ఇంచార్జ్ మంత్రివర్యులు సీతక్క , సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే ఎంపీ ఇతర ప్రజాప్రతినిధులు నీటిపారుదల రెవెన్యూ, పోలీస్, ఆర్‌బీ పంచాయతీరాజ్ వివిధ శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రజలను ఆదుకునేందుకు కృషి చేశామని అన్నారు.కామారెడ్డి పట్టణంలో ముంపుకు గురైన ప్రాంతాల ప్రజలకు జరిగిన నష్టం మరోసారి రాకుండా శాశ్వత పరిష్కారం ఆలోచించాలని ముఖ్యమంత్రి కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం 100 శాతం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు.ప్రైవేట్ పాఠశాలలు చదివే పిల్లలు కూడా వరదల వల్ల పుస్తకాలు కోల్పోయారని కలెక్టరేట్ నిధుల నుంచి వెంటనే మంజూరు చేయాలని అన్నారు. వరద బాధితుల సహాయార్థం స్థానికంగా ఉన్న పరిశ్రమలతో మాట్లాడి సిఎస్ఆర్ ,నిధులను సమర్ధనీయంగా వినియోగించాలని సీఎం సూచించారు. కామారెడ్డి నియోజకవర్గాన్ని కొడంగల్ స్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజల కష్టాలలో అండగా ఉండేందుకు తాను ముందు ఉంటానని అన్నారు. 103 సంవత్సరాల క్రితం 23 లక్షలతో నిర్మించిన పోచారం ప్రాజెక్టు భారీ వరదలను తట్టుకొని దృఢంగా ఉందన్నారు. వరదల వల్ల తెగిపోయిన రోడ్లు బ్రిడ్జి లను మరమ్మత్తు వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. వరదల వల్ల ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు అందించాలని అన్నారు. వరదల వల్ల ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు వెంటనే ఐదు లక్షల నష్టపరిహారం విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. పశు సంపద నష్టపోయిన రైతులకు కూడా పరిహారం అందించాలని, ఇండ్లలోకి నీళ్లు వచ్చిన వారికి పరిహారం అందేలా చూడాలని, జిల్లా కలెక్టర్ స్వయంగా కాలనీలను తనిఖీ చేస్తూ ఎవరు మిస్ కాకుండా అందరికీ పరిహారం అందించాలని అన్నారు. లింగంపేట్ మండలంలో ఆర్‌బీ వంతెన తాత్కాలిక మరమ్మత్తులతో సరిపెట్టకుండా బ్రిడ్జి నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా బ్రిడ్జి కమ్ బ్యారేజ్ లేదా బ్రిడ్జి కమ్ చెక్ డ్యాం తరహాలో నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని,

మిగతా 8లో..

## 8 ఏండ్ల తర్వాత జీఎస్టీపై మోడీ సర్కార్ మేల్కొంది : ఖర్గే

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) సంస్కరణల విషయంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి ఎనిమిదేళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత జ్ఞానోదయం కలిగిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎద్దేవా చేశారు. ఇన్నాళ్లకు కేంద్ర ప్రభుత్వం 'కుంభకర్ణ నిద్ర' వీడి మేల్కొనడం మంచి విషయమేనంటూ ఆయన గురువారం వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జీఎస్టీ కౌన్సిల్ ఇటీవల పన్ను స్లాబులలో కీలక మార్పులు చేసిన నేపథ్యంలో ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. గత దశాబ్ద కాలంగా జీఎస్టీని సరళీకరించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తూనే ఉందని ఖర్గే గుర్తుచేశారు. "మోడీ ప్రభుత్వం 'ఒకే దేశం, ఒకే పన్ను' అనే నినాదాన్ని 'ఒకే దేశం, 9 పన్నులు'గా మార్చేసింది. 0%, 5%, 12%, 18%, 28% స్లాబులతో పాటు 0.25%, 1.5%, 3%, 6% ప్రత్యేక రేట్లను ప్రవేశపెట్టి గందరగోళం సృష్టించింది" అని ఆయన విమర్శించారు. సరళమైన పన్నుల విధానంతో 'జీఎస్టీ 2.0'ను తాము 2019, 2024 మేనిఫెస్టోలలోనే ప్రతిపాదించామని తెలిపారు. ఒకప్పుడు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నరేంద్ర మోడీనే జీఎస్టీని తీవ్రంగా వ్యతిరేకించారని ఖర్గే ఆరోపించారు. "2011లో అప్పటి ఆర్థిక మంత్రి ప్రణబ్ ముఖర్జీ జీఎస్టీ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు బీజేపీ అడ్డుపడింది.

## జిఎస్‌టి 2.0తో దేశాభివృద్ధి రెట్టింపు



**న్యూఢిల్లీ :** జిఎస్‌టి సంస్కరణలతో దేశాభివృద్ధి అభివృద్ధి వేగంగా దూసుకువెళ్తుందని ప్రధాని మోడీ గురువారం అన్నా రు. దేశం సర్వతోముఖాభివృద్ధికి స్వావలంబనకు ము న్ముందు తీసుకునే సంస్కరణల శ్రేణి ఆగబోదని ప్రధాని అన్నారు.జాతీయఉపాధ్యాయుల అవార్డు విజేతలతో సంభాషిస్తూ ప్రధాని పలు విషయాలను ప్రస్తావించారు. దీపావళి. ఛాత్ పండుగకు ముందే జీఎస్టీ సంస్కరణలు అమలు చేస్తామని స్వాతంత్ర దినోత్స వం నాడు ఎర్రకోట వేదికగా ఇచ్చిన మా టను నిలుపుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. జీఎస్టీ లో చేపట్టిన సంస్కరణలు, కొత్త పన్ను రేట్లు సెప్టెంబర్ 22 నుంచి అంటే దసరా ఉత్సవాలు మొదటి రోజునుంచి అమలు లోకి వస్తాయని మోదీ అన్నారు. బీహార్ లో అతి ముఖ్యమైన పండుగల్లో ఛాత్ పండుగ ఒకటి. ఈ ఏడాది చివర్లో ఎన్నికలు జరుగనున్నాయి. కాగా, దీపావళి, దసరా నవరాత్రులు దేశవ్యాప్తంగా జరిగే పండుగలు. సామాన్య ప్రజలకు ధరల భారం తగ్గించే విధంగా జీఎస్టీ విధానంలో సంస్కరణలు చేపట్టి కేవలం రెండు స్లాబ్ ల విధానంపై జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకున్న మర్నాడు ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు సామాన్యులపై అధిక పన్నులు విధించి వారి జీవితాలను దుర్భరం చేశాయని ప్రధాని విమర్శించారు. వ్యవసాయం, వ్యవసాయానికి సంబంధించిన వస్తువులు, సామాన్యులకు అవసరమైన నిత్యావసర వస్తువులు, ఔషధాలపై ఇక ముందు ధరలు తగ్గనున్నాయన్నారు. జీఎస్టీ సంస్కరణలను దేశ ఆర్థికవ్యవస్థకు పంచరత్న(ఐదు రత్నాలు)గా పోల్చారు. సరళమైన పన్నువ్యవస్థ, పౌరులకు మెరుగైన, నాణ్యమైన జీవనం, దేశంలో వృద్ధికి ప్రోత్సాహం, పెట్టుబడులు పెంచడం ద్వారా ఉద్యోగాలను ప్రోత్సహించడం, వ్యాపారాలను సులభతరం చేయడం ద్వారా దేశంలో ఫెడరల్ వ్యవస్థను బలోపేతం చేయడమే ఈ పంచరత్నాలుగా పేర్కొన్నారు.

మిగతా 8లో..

## పంజాబ్ లో వరద బీభత్సం.. 37 మంది మృతి



**ఛండీగఢ్:** పంజాబ్‌లో వరద బీభత్సం సృష్టించింది. భారీ వర్షాలు కురవడంతో నదులు, కాలువలు ప్రమాదస్థాయిని దాటి ప్రవహించాయి. వరదలో కొట్టుకొనిపోయి ఇప్పటివరకు 37 మంది మృతి చెందారు. పంజాబ్ పలు గ్రామాలు నీళ్లలో మునిగిపోయాయి. రహదారులన్నీ జలమయంగా మారాయి. పశువులు వరదలలో కొట్టుకొనిపోయి వందల సంఖ్యలో చనిపోయి ఉంటాయని స్థానిక మీడియా వెల్లడించింది. పంజాబ్‌లో 37 ఏళ్ల తర్వాత భారీ వర్షపాతం నమోదైంది. 23 జిల్లాల్లో 1.75 లక్షల హెక్టార్ల పంట నష్టం జరిగింది. పంజాబ్ ప్రభుత్వం రూ.71 కోట్ల తక్షణ సాయం ప్రకటించింది. ఈ నెల 7 వరకు పంజాబ్‌లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించింది. కేంద్రం నుంచి తక్షణమే సహాయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోంది.

## మైహోమ్ భుజా లడ్డూ రూ.51 లక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాయదుర్గంలోని మైహోమ్ భుజాలో వినాయకుడి లడ్డూ భారీ ధర పలికింది. గణేష్ లడ్డూ వేలం పాటలో ఇల్లందుకు చెందిన గణేష్ అనే వ్యక్తి రూ.51,77,77కు దక్కించుకున్నాడు. గత సంవత్సరం ఇక్కడ లడ్డూను రూ.29 లక్షల రూపాయలకు దక్కించుకున్నారు. గత సంవత్సరం రంగారెడ్డి జిల్లా బండ్లగూడ జాగీర్‌లోని గణేశ్ లడ్డూ రూ.1.87 కోట్లు రికార్డు ధర పలికిన విషయం విధితమే. కీర్తి రిచ్‌మండ్ విల్లాస్‌లో జరిగిన వేలంపాటలో ఒక కోటి 87 లక్షల రూపాయలకు విల్లాలోని కమ్యూనిటీ వారు వేలంలో దక్కించుకున్నారు. గత సంవత్సరం బాలాపూర్ గణేష్ లడ్డూను కొలను శంకర్ రెడ్డి రూ.30,01000 దక్కించుకున్న విషయం తెలిసిందే.



# జాతీయ విపత్తుగా పరిగణించాలి

### కేంద్ర హౌంమంత్రి అమిత్‌షాకు భట్టి, తుమ్మల విజ్ఞప్తి

### త్వరలోనే కేంద్ర బృందాలను రాష్ట్రానికి పంపుతాం : అమిత్‌షా



న్యూఢిల్లీ : తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో తీవ్ర నష్టం వాటిల్లిందని, జాతీయ విపత్తుగా పరిగణించి ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. తాజా ప్రాథమిక అంచనా ప్రకారం.. రూ.5,018 కోట్లు నష్టం వాటిల్లిందని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. గత విపత్తు, తాజా ప్రకృతి విలయాన్ని పరిగణనలోకి తీసుకొని మొత్తం రూ.16,732 కోట్ల ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి కేంద్ర హౌం శాఖ మంత్రి అమిత్ షాతో భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. అమిత్ షా నివాసంలో దాదాపు అరగంట పాటు సాగిన ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, విపత్తు నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) అరవింద్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి

మిగతా 8లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# “గణపయ్యకు ఘనమైన పూజలు”

## వినాయకుని మండపాలను దర్శించుకున్న ఎమ్మెల్యే ధన్పాల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గణపతి నవరాత్రుల సందర్భంగా నగరంలో ఏర్పాటు చేసిన పలు గణేష్ మండపాలను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతు హిందూ ధర్మ సంస్కృతి,సంప్రదాయాల ఐక్యతే దేశ సమైక్యతకు మూలం అన్నారు. అందులో భాగంగానే ఇందూర్ జిల్లా ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. బలగంగాధర్ తిలక్, ఛత్రపతి శివాజీ మహారాజ్ ల స్ఫూర్తితో సనాతన హిందూ ధర్మ రక్షణకై యావత్ హిందూ సమాజాన్ని ఒకటి చేయ దానికి యువతీ యువకులు చిన్నారులంతా కలిసి భక్తి శ్రద్దలతో గణపతి నవరాత్రులు నిర్వహించడం హిందువులుగా గర్వించదగ్గ విషయం అన్నారు. హిందువుల ఐక్యత ఈ తొమ్మిది రోజులే కాకుండా భవిష్యత్ లో హిందూ సమాజానికి,హిందూ ధర్మానికి ఎటువంటి ఆపద వచ్చిన హిందువులంత ఐక్యతతో జాయించాలి అన్నారు.హిందు దేవాలయాలపై హిందూ వుల పై జరుగుతున్నా దాడులను హిందువులంత సంఘటితం అయ్యి ఎదుర్కోవాలని సూచించారు. అనంతరం పలు మండపాలలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ,బట్టికిరి ఆనంద్,పవన్ ముందడ,మరవర్ కృష్ణ,సతీష్,నాయకులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామ పంచాయతీలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించుచున్నారు. గ్రామ కార్యదర్శి బి. చిరంజీవి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది బస్టాండ్ పరిసర ప్రాంతాలలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించుచున్నారు. అదేవిధంగా పాఠశాలల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించుచున్నారు.

# సిపిఎం నాయకుడు కూచిపూడి చిత్రపటానికి పలువురు నివాళులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు కూచిపూడి వెంకట నరసయ్య చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోప్పూరి పూర్ణయ్య, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, టిఆర్ఎస్ నాయకులు నెల్లూరి రమేష్, సామినేని బాబురావు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఏటుకూరి రవి ,కాంగ్రెస్ నాయకులు నెల్లూరి రమేష్, ఎల్లంపల్లి సతీష్,ఆళ్ళ శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు దమ్మాలపాటి జగన్మోహన్ రావు , ఆళ్ల మాధవరావు , ఏటుకూరి పుల్లయ్య ,వంకాయల పాటి అప్పారావు,కంభం నరేష్ తదితరులు పాల్గొన్నారు .

# స్వయంపాలన దినోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయంలో స్వయంపాలన దినోత్సవం గురువారం నిర్వహించారు.విద్యార్థులే ఉపాధ్యాయ అవతారం ఎత్తి పాఠాలు బోధించారు.రోజంతా ఉపాధ్యాయులుగా విద్యార్థులు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం ఆదర్శ ప్రాయమని శ్రీ ఆదర్శ విద్యాలయం కరస్పాండెంట్ బోడేపుడి కిరణ్ పేర్కొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఉత్తమ విద్యా బోధన చేసిన విద్యార్థులను అభినందించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలి

## తెలుగుదేశం పార్టీ.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండలం లచ్చగూడెం ,నేరడ గ్రామాల్లో పత్తి మరియు పెసర పూర్తిగా దెబ్బతిన్న పంటలను చింతకాని మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పొలాల్లో పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి పార్లమెంటరీ పార్టీ అడ హగ్ కమిటీ కన్వీనర్ శ్రీ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ తుఫాన్లు భారీ వర్షాలకు కారణంగా జిల్లాలో పత్తి పెసరవేసిన రైతులు దారుణంగా దెబ్బతిన్నారని, కోతకు వచ్చిన పెసర పూర్తిగా సర్వనాశనం అయిపోయి భోజరాలైందని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అధికారులు చేత సర్వే చేపించి రైతాంగానికి నష్టపరిహారం అందించాలని కోరారు. తరువాత చింతకాని మండల వ్యవసాయ అధికారి మానసకి ఫోన్ చేసి తక్షణమే పంటల నష్టాన్ని ప్రభుత్వానికి తెలియజేసే విధంగా కోరినారు మరియు జిల్లా తెలుగు రైతు జిల్లా నాయకులు మందడపు సుధాకర్ మాట్లాడుతూ నష్టపోయిన పెసర పంటను మార్పిడి ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలని అలాగే దెబ్బతిన్న పెసర పంటకు ఎకరాకు 15000 రూపాయలు అలాగే పత్తి పంటకు 20 వేల రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని అలాగే పంట బీమా పథకాన్ని అమలు చేసి రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్ ద్వారా సహాయం అందే విధంగా చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే నష్టపోయిన బాధిత రైతులను కౌలు రైతుల సమస్యలను వినడం ది. అనంతరము పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని చింతకాని తాసిల్దార్ గారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు బోనకల్ మండల టిడిపి అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, చింతకాని మండల టిడిపిమాజీ అధ్యక్షులు నున్న తాజుద్దీన్ ఉపాధ్యక్షులు, నమ్మక రామారావు, మండల రైతు నాయకులు పెంట్యాల రామారావు, సీనియర్ నాయకులు న నక గోపాలరావు, గంట సత్యనారాయణ, గురజాల మాధవ ,తాళ్లూరు శేషయ్య, తాళ్లూరి రాము, ముప్పాళ్ళ కోటయ్య ,దాసరి లక్ష్మీ నరసయ్య ,కిషోర్ చౌదరి, పగిడిపల్లి పానకాలు, ఏసు పోగు రాంబాబు, ముప్పాళ్ళ కోటయ్య, కొనకంచి లక్ష్మీనారాయణ, సురేష తదితర రైతులు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యుద్ధప్రాతిపదికన సౌకర్యాల పునరుద్ధరణ జరగాలి

## అధికారులకు కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఆదేశం

## వరద తాకిడికి కొట్టుకుపోయిన రోడ్లు, కూలిన వంతెనల పరిశీలన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ఇటీవల జిల్లాలో ఏకధాటిగా కురిసిన భారీ వర్షాలతో సంభవించిన వరదల వల్ల తీవ్ర నష్టం వాటిల్లిన ప్రాంతాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం సందర్శించారు. ఇందల్వాయి, భీంగల్ ప్రధాన మార్గంలో ధర్పల్లి మండలం పాటితండా వద్ద వరద ప్రవాహానికి దెబ్బతిన్న వంతెనను పరిశీలించారు. అదేవిధంగా సిరికొండ మండలం కొండూర్ శివారులో వరద తాకిడి వల్ల దాదాపు కిలోమీటరు వరకు పెద్ద ఎత్తున దెబ్బతిన్న బీ.టీ రోడ్డును, కూలిన హైలెవెల్ బ్రిడ్జి, చెక్ డ్యాంలను పరిశీలించారు. నీట మునిగిన పంటలు, కూలిన విద్యుత్ స్తంభాలు, తెగిపడిన కరెంటు తీగలు, ఇసుక మేటలు వేసిన వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. గ్రామానికి వెళ్ళే ప్రధాన రహదారి కొట్టుకుపోయి, బ్రిడ్జి కూలిపోవడంతో ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్నందున ఈ మార్గం గుండా వాహనాల రాకపోకలు కొనసాగకుండా కట్టడి చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. తక్షణమే చేపట్టాల్సిన పనుల జాబితాలో కొండూరు రోడ్డు మార్గాన్ని చేర్చి, వెంటనే సౌకర్యాల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్ వంటి వసతులను సాధ్యమైనంత త్వరగా తిరిగి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చొరవ చూపాలన్నారు. తాత్కాలిక ప్రాతిపదికన తక్షణమే చేపట్టాల్సిన పనులను, శాశ్వత ప్రాతిపదికన జరిపించాల్సిన పనులను వేర్వేరుగా విభజించుకుని ప్రాధాన్యతా క్రమంలో వాటిని చేపట్టేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. అనంతరం పెద్దవాల్గోట్ గ్రామంలో కొనసాగుతున్న రోడ్డు పునరుద్ధరణ పనులను కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, వంతెనల వల్ల ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్నందున అధికారులు, సిబ్బంది అందరూ కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండి ఎటువంటి ప్రాణ నష్టం సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. స్థానిక రైతులు, ప్రజలతో కలెక్టర్ మాట్లాడుతూ, వరద నష్టంపై సమగ్ర వివరాలతో కూడిన నివేదికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తామని అన్నారు. విద్యుత్, రవాణా, మంచినీటి సరఫరా వంటి వసతులను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్ నాయక్, ఎంపీడీఓ మనోహర్ రెడ్డి, తహసిల్దార్ రవీందర్ రావు, ఆర్ అండ్ బీ ఏ.ఈ గంగాధర్ తదితరులు ఉన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల ప్రమాద బీమా రూ.10 లక్షలకు పెంచడం కార్మికుల విజయం

## సహజ మరణ బీమా రూ.5 లక్షలకు,

## వివాహ ప్రసూతి కానుకలను రూ.1లక్షకు పెంచాలి

## ప్రైవేటు ఏజెన్సీకి అప్పగించిన ఇన్సూరెన్స్ బాధ్యతలను వెనక్కి తీసుకోవాలి

## తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలు పెంచాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్మిక శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి,అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ నరేందర్ రాజ్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం. నరేందర్, ఎం. సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు భవన నిర్మాణ కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే 6 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి యాక్సిడెంట్ బెనిఫిట్ రూ.10 లక్షలు, సహజ మరణం బెనిఫిట్ రూ.5 లక్షలు ఇవ్వాలని, పి యు సిఐ నాయకత్వంలో అనేక పోరాటాలు చేశామన్నారు.ఐతే సహజమరణానికి రూ.2 లక్షలకే పెంచడం సరికాదన్నారు. రైతు మరణిస్తే బీమా ఎలాగైతే రూ.5 లక్షలు ఇస్తారో, భవ నిర్మాణ కార్మికులకు అలాగే అందించాలన్నారు. తెలంగాణ సంక్షేమ బోర్డు క్లెయిములను లైఫ్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ అనే ప్రైవేట్ ఏజెన్సీకి అప్పజెప్పడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. సంక్షేమ బోర్డుకు పని ఒత్తిడి ఉన్నదని సాకు చూపి,సులభతరమైన సేవల కోసం ప్రైవేట్ సంస్థకు ఇచ్చామని చెప్పడం సబబు కాదన్నారు. డిమాండ్ కనుగుణంగా రెగ్యులర్ ఉద్యోగ స్తులను నియమించు కోవడం ద్వారా కార్మిక శాఖ ఆధ్వర్యంలోనే క్లెయిములను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ప్రైవేటు సంస్థలకు అప్పగించడమంటే సంక్షేమ బోర్డు అస్తిత్వమే ప్రశ్నార్థక మవుతుందన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. చేస్తున్నాం.పెరుగుతున్న ధరల కనుగుణంగా వివాహ,ప్రసూతిలకు ఇస్తున్న 30 వేల రూపాయలని 1 లక్ష రూపాయలకు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. 60 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు 9వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలన్నారు. అదేవిధంగా భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులు ఇవ్వాలని, అందుకోసం కార్మిక శాఖ ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎం. వెంకన్న, డి. రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లేష్ నాయకులు విటల్, సాయిబాబా, బీవోసీ నాయకులు హన్మాండ్లు, గంగాధర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# “యోగా సాధకులే బంగారు భారతానికి వారసులు”

## మానవాళి ఆరోగ్య సాధకం యోగ

## అంతర్జాతీయ స్థాయిలో యోగాకు ప్రత్యేక గుర్తింపు

## యోగ క్రమశిక్షణ, మంచి నడవడి నేర్పుతుంది

## నిజామాబాద్ ఏసిపి (అడ్మిన్) జి. బసవరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




నిరంతరం యోగ సాధన ఆచరించే వారే భారతదేశానికి అసలైన వారసులని నిజామాబాద్ ఏసిపి (అడ్మిన్) జి. బసవ రెడ్డి అన్నారు. జిల్లా యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగాసనా పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో యోగాకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. కానీ కొందరిలో ఉన్న అపోహను ప్రస్తావించి ఆయన మాట్లాడుతూ యోగ అనేది ఏ కులానికో, ఒక మతానికో, ఒక వర్గానికో చెందినది కాదని, ప్రతి మానవాళి ఆరోగ్య సాధకం యోగ అని గుర్తు చేశారు. ఎన్నో వ్యాధులను నయం చేసేందుకు యోగ కారకం అవుతుందన్నారు. అంతేకాకుండా మనసును అదుపులో ఉంచడంతోపాటు క్రమశిక్షణను యోగ నేర్పిస్తుందన్నారు. అయితే మన నిజ జీవితంలో ఎన్నో సాధించాలనే లక్ష్యంతో ముందుకెళ్లడం సంతోషమే అయినప్పటికీ ఆ విజయాలకు తగినట్లుగా క్రమశిక్షణ లేకుంటే అది వృధా అవుతుందన్నారు. మన అవయవాలను మన ఆధీనంలో ఉండటం చాలా అవసరమని అది యోగ తోనే సాధ్యమవుతుందని. మనసును, ఆత్మను ఏకం చేసి శ్వాసను ఒకే రిథంలో ఉంచగలిగే శక్తి యోగాలో ఉందని గుర్తు చేశారు. అయితే ఉచ్ఛ్వాస నిశ్వాసలు ఎంత తక్కువగా ఉంటే అంత ఎక్కువ కాలం జీవిస్తాం అని యోగ గురువులు, పురాణాలు చెబుతున్నాయన్నారు. ఇందులో భాగంగా అత్యధికంగా ఉచ్ఛ్వాస నిశ్వాసలు తీసుకునే జీవాలలో శునకం అయితే అతి తక్కువ ఉచ్ఛ్వాస నిశ్వాసలు తీసుకునేది తాబేలు అని గుర్తు చేస్తూ అందుకే తాబేలు కొన్ని వేల సంవత్సరాలు జీవించగలుగుతుందని వివరించారు. ఇకపోతే ఈతరం యోగ సాధకులే బంగారు భారతానికి వారసులని చెప్పారు. ఎంతో విలువైన ఈ యోగా వారసత్వాన్ని పెంచాలని, అటువంటి గురుత బాధ్యత మీ అందరిపై ఉందని సాధకులకు గుర్తు చేశారు. జిల్లా స్థాయిలో ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రస్థాయికి ఎంపికైన సాధకులు అంతా రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ మెడల్స్ సాధించి జిల్లా కీర్తిని చాటాలని ఆయన ఆకాంక్షించారు. యోగ పై అవగాహన కార్యక్రమాలు, శిక్షణ కార్యక్రమాలు, పోటీలు నిర్వహిస్తూ భావితరానికి యోగ విశిష్టతను అందిస్తున్న నిజామాబాద్ జిల్లా యోగ అసోసియేషన్ బాధ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎక్కొండ ప్రభాకర్, టి. బాల శేఖర్, గౌరవ అధ్యక్షుడు రామ్ చందర్, నిర్వహణ కార్యదర్శి సంగీత, హరణ్ శ్రీనివాస్, సాయిలు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (05-09-2025)m_times of varha main (13-2).qxd 9/5/2025 5:36 AM Page 3

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# "దివ్యాంగులకు విద్యను భోధించడం వారికి కొత్త లోకాన్ని పరిచయం చేయడమే"



**సేవ, సహనం, సానుభూతి, ఓర్పు అంటేనే ఉత్తమ ఉపాధ్యాయునిగా గుర్తింపు**

**జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

అంధులైన విద్యార్థులకు విద్యను బోధించడం అంటే వారికి ఒక కొత్త లోకాన్ని పరిచయం చేసినట్లేనని నిజామాబాద్ జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ అన్నారు. నిజామాబాద్ పట్ట ణంలోని మారుతీ నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ లో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్స వానికి డీఈవో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వే పల్లి రాధాకృష్ణ పుట్టిన రోజును పురస్క రించుకొని అన్ని పాఠశాలలలో సెల్ఫ్ గవర్నమెంట్ జరుపుకోవడం విద్యారంగ వ్యవస్థలో ఒక విశేషమైన రోజుగా జరుపుకుంటు న్నామన్నారు. ఈ ప్రత్యేక రోజున విద్యార్థులు ఉపాధ్యాయులు గా, పాఠశాల వ్యవహారాలు అన్ని బాధ్యతలను విద్యార్థులే చేపట్టే రోజుగా జరుపుకుంటున్నారన్నారు. అందుకే ప్రపంచం లోని అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి చాలా విలువైన దని, ఎంతో ప్రత్యేకమైనదని అన్నారు. అంతేకాకుండా ఒక ఉపాధ్యాయునికి సేవాభావం, సానుభూతి, ఓర్పు, సహనం ఇవన్నీ ఉంటేనే ఉత్తమ ఉ పాధ్యాయునిగా గుర్తింపు పొందగలు గుతారని హితవు పలికారు. ఇదిలా ఉండగా సాధారణ విద్యార్థులకు విద్య బోధించడం సులువే అయినప్పటికీ అంధులకు, మానసిక వికలాంగులైన విద్యార్థులకు బోధించడం చాలా గొప్ప విషయం అన్నారు. అంధ విద్యార్థులకు బోధించడం అంటే వారికి ఒక కొత్త లోకాన్ని పరిచయం చేయడమే అన్నారు. అదేవిధంగా ఒక మానసిక వికలాంగులైన విద్యార్థులకు విద్య బోధించడం అంటే వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి వారు భవిష్యత్తులో చక్కగా రాణించేందుకు సహాయ సహకారాలు అందించడమే అని ప్రశంసించారు. ఇంతటి క్లిష్టమైన బాధ్యతను వహిస్తున్న నిర్వా హకులను, ఉ పాధ్యాయుల అంకితభావాన్ని అభినందించారు. దివ్యాంగులైన విద్యార్థులను తీర్చిదిద్ది సమాజంలో వారిని ప్రయోజకులుగా చేస్తున్న స్నేహ సొసైటీ నిర్వాహకులైన కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య, ప్రిన్సిపల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరిలను ప్రత్యేకంగా అభినందించారు. స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూర్య సిద్దయ్య ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ కార్యక్రమంలో

# ఐ.డీ.ఓ.సీలో వినాయకునికి పూజలు నిర్వహించిన కలెక్టర్, సీ.పీ

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



వినాయక చవితి వేడుకల్లో భాగంగా నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంగణం (కలెక్టరేట్) లో ప్రతి ష్టించిన వినాయకుడికి కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య గురు వారం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. వివిధ శాఖల అధి కారులు, ఉద్యోగులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. వేద బ్రాహ్మ ణులచే సాంప్రదాయ బద్ధంగా పూజాదికాలు జరిపించి అన్నదానం నిర్వహించారు. రోజువారీగా వివిధ శాఖల ఆధ్వర్యంలో వినాయకుడికి భక్తి శ్రద్ధలతో పూజలు జరిపిస్తున్నారు. గురువారం నాటి పూజలలో జిల్లా పాలనాధికారి, సీ.పీ, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. పూజా కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# బుచ్చయ్యకి నివాళులర్పించిన మాజీ ఎంపీపీ పూర్ణయ్య,మాజీ జడ్పిటిసి కిషోర్



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని లచ్చుగూడెం గ్రామం వాసి కాంగ్రెస్ పార్టీ కిసాన్ సేల్ మండల అధ్యక్షుడు కోప్పుల గోవిందరావు తండ్రి అయిన కొప్పుల బుచ్చయ్య ఇటీవల కాలంలో మరణించినారు. వారి కుటుంబం సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి బుచ్చయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన చింతకాని తాజా మాజీ జడ్పిటిసి పర్చగాని తిరుపతి కిషోర్,మాజీ ఎంపీపీ కోప్పూరి పూర్ణయ్య, మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పర్చగాని వేణు,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,బిజెపి నాయకులు తాటికొండ రామకృష్ణ తదితరులు నివాళులర్పించారు.

# కేరళ సంస్కృతికి 'ఓనమ్' ప్రతీక

**తిరుమల నర్సింగ్ కళాశాల ఓనం వేడుకల్లో రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాదు రూరల్

కేరళ రాష్ట్ర మలయాళీ ప్రజల సంస్కృతి సంప్రదాయానికి 'ఓనమ్' పండగ ప్రతీకగా నిలుస్తుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేగులపల్లి భూపతిరెడ్డి అన్నారు. డిచ్పల్లి మండలం బర్ధీపూర్ శివారులోని తిరుమల నర్సింగ్ అకాడమీలో గురువారం నిర్వహించిన 'ఓనమ్' పండగ కార్యక్రమానికి ఎమ్మెల్యే భూపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి వెలిగించి ప్రారంభించారు. కేరళ రాష్ట్ర యువతీ, యువకులు తమ సంప్రదాయ దుస్తులు ధరించి ఆకర్షణగా నిలిచారు. కేరళ డ్రమ్ వాయిద్యం చాలాసేపు వాహించి కార్యక్రమంలో ఎంతో ఉత్సాహం నింపారు. కేరళ నృత్యం అహుతుల్ని ఎంతగానో అలరించింది. ఉట్టికొట్టే ఆట ఉత్సాహం నింపింది. వామనుడి అవతారంలో పాతాళంలోకి వచ్చిన విష్ణుమూర్తి చేత అణచివేయబడ్డ బలిచక్రవర్తి ఒక కోరిక అడుగుతాడు. బలి చక్రవర్తి కోరిక మేరకు విష్ణుమూర్తి వరమిస్తాడు. ప్రతీ ఏడాది బలి చక్రవర్తి తన ప్రజలను కలుసుకునేందుకు వచ్చేలా వరమిస్తాడు. ఆత్మరూపంలో భూమిపైకి వస్తాడని కేరళీయుల ప్రగాడ నమ్మకు ఈ పూరాణ కథను మలయాళీలు ప్రదర్శించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేళల నృత్యం ఎంతగానో ఆకట్టుకుందన్నారు. తాను వైద్యుడినేనని, నర్సింగ్ విద్య అభ్యసిస్తున్న మీకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పారా మెడికల్ విద్యా సంస్థలు ఉండాలని ఎంతో ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. కరోనా సమయంలో తిరుమల సంస్థల అధినేత పరమేశ్వర్రెడ్డి ఎంతో సేవ చేశారని, విద్యాదానం చేస్తున్నారని ప్రశంసించారు. తిరుమల నర్సింగ్ అకాడమీ



చైర్మన్ డాక్టర్ పరమేశ్వర్ రెడ్డి, కరస్పాండెంట్ పద్మావతి, ప్రిన్సిపల్ డాక్టర్ ప్రతిభ, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మాజీ ఎంపీపీలు కంచెట్టి గంగాధర్, నర్సయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, నాయకులు శేఖర్ గౌడ్, సాయిరెడ్డి, ధర్మాగౌడ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

# డప్పుల చప్పుల్లాలో ఘనంగా వినాయక నిమజ్జనం...



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

వినాయక నిమజ్జన కార్యక్రమం సంధర్బంగ గురువారం సాలూర గ్రామంలోని వినాయకులను భక్తులు నిమజ్జనానికి భక్తి శ్రద్దలతో తరలించారు.ఈ సంధర్బంగ సాలూర ఎస్సీ కాలనీలోని వినాయకుడిని నిర్వాహకులు డప్పుల సందడి మధ్య ఘనంగా ఊరేగించారు.డప్పు కళాకారులు ఏకరూప దుస్తులు ధరించి నృత్యాలు చేస్తూ డప్పులు దరువుతో చేసిన ఊరేగింపు గ్రామస్థులను అలరించింది.గ్రామ శివారులోని మంజీరా నదిలో వినాయకులను నిమజ్జనం చేశారు.

# నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన అదనపు కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

బోధన్ పట్టణంలో నిర్వహించే గణేష్ నిమజ్జన ఏర్పాట్లను అదనపు కలెక్టర్ అంకిత్, సబ్–కలెక్టర్ వికాస్ మహతో గురువారం పరిశీలించారు. పసుపు వాగు, జూనియర్ కళాశాల, శక్కర్ నగర్ వినాయకుల బావిలోని నిమజ్జన కేంద్రాలను పరిశీలించారు. పట్టణంలోని 15, 16, 32, 35 వార్డులో నూతనంగా నిర్మించిన కల్వర్టులను పరిశీలించారు. మున్సిపల్ సిబ్బంది , వార్డు అధికారులతో ఇందిరమ్మ ఇండ్లు, పారిశుధ్య పనుల, ఇతర మున్సిపల్ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు.ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, మున్సిపల్ ఇంజనీర్లు మాజీ కౌన్సిలర్ శరత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సులను ప్రవేశపెట్టాలి



పరీక్ష ఫీజు గడువును పెంచాలి

**పిడిఎస్యు ఆధ్వర్యంలో వైస్ ప్రిన్సిపాల్ కు వినతి**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

గిరిరాజ్ కళాశాలలో రెగ్యులర్ బ్యాక్లాగ్ సంబంధించిన ఫీజు గడువులను మరో వారం పాటు పెంచాలని, ఈ విధంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సులను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కి కళాశాల పి డి ఎస్ యు కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల సహాయ కార్యదర్శి నసీర్, ఉపాధ్యక్షులు వినోద్ మాట్లాడుతూ గణపతి ఉత్సవాల సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ఫీజులు చెల్లించడంలో ఆటంకం కలుగుతుందని, మరో వారం పాటు పరీక్ష ఫీజు గడువును పెంచడం ద్వారా విద్యార్థులందరూ చెల్లించే అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా గిరిరాజ్ కళాశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ సంబంధించిన కోర్సులను ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులు ఫిజికల్ గా దృఢంగా తయారయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలకు వెళ్లే అవకాశం ఎక్కువగా ఉంటుందని, కాబట్టి కళాశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ సంబంధించిన డిగ్రీ కోర్సులను ప్రవేశపెట్టాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గిరిరాజ్ కళాశాల నాయకులు ఆసిఫ్, అజయ్, అస్లాం, సందీప్, ఆస్వాద్, ఆర్వాని తదితరులు పాల్గొన్నారు.

# ట్యూషన్ సెంటర్ నిర్వహణకు టీచర్ల నుంచి దరఖాస్తులు ఆహ్వానం

టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



మల్లు స్వరాజ్యం ట్రస్టు ఆధ్వర్యంలో పేదపిల్లలకు ట్యూషన్ చెప్పటానికి ఆసక్తిగల అభ్యర్థులు నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కార్యదర్శి కే. రామ్మోహన్ రావు తెలిపారు. ఆసక్తి గలవారు ఈ నెల 20వ తేది వరకు ట్రస్టు కార్యదర్శి కె. రామ్మోహనరావు ట్రస్టు కార్య దర్శికి వారి బయోడేటా పంపవలసిందిగా కోరుచు న్నామన్నారు. దరఖాస్తు చేసు కునేందుకు నాందేవ్వాడ లోని ట్రస్టు కార్యాలయంలో ఈ ట్యూషన్ సెంటర్ సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు నిర్వహించబడుతుందాన్నారు. అభ్యర్థులు 88868 82236 నంబర్కు తమ బయోడేట పంపాల్సిందిగా కోరారు.

# ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

సాలురా మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయ నిధి 7 చెక్కులను గురువారం పంపిణి చేశారు.వివిధ అనారోగ్య కారణాలతో వైద్య సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఈ చెక్కులు పంపిణి చేశారు.ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంధర్నా రవి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలకృష్ణ రెడ్డి విండో చైర్మన్ అల్లే జనార్దన్, సీనియర్ నాయకులు అల్లే రమేష్, కే. జి గంగారాం, గాండ్ల రాజేశ్వర్,విండో డైరెక్టర్ మన్నే భూమన్న, పద్మారెడ్డి, నర్సిహరెడ్డి, మూర్గే శంకర్,తగ్గెల్లి దేవరావు, కుమ్మన్ పల్లి నరేందర్ రెడ్డి, మెత్రి రవి, గగన్ పోశెట్టి తదితరులు పాల్గొన్నారు...

# 'రాష్ట్రపతి హెూదాకు ఎదిగిన ఉపాధ్యాయుడు సర్వేపల్లి రాధాకృష్ణ'

**దివ్యాంగులు విద్యా ప్రమాణాలు పెంచుకొని విలువలతో కూడిన ఉజ్వల భవిష్యత్తు దిశగా కృషి చేయాలి**

**జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి రసూల్ బి**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ఒక సాధారణ ఉపాధ్యాయునిగా పనిచేసిన సర్వేపల్లి రాధాకృష్ణ రాష్ట్రపతి హెూదాకు ఎదిగాడని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని అంతటి ఉన్నత చదువులు అభ్యసించి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు సాధించాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రసూల్ బి అన్నారు. స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవానికి ఆమె గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవుడు అందరిని తాను చూసుకోలేక అమ్మను సృష్టించాడని, ప్రతి ఇంటిలో అమ్మ దేవతలాగా సేవలందిస్తుందన్నారు. మహిళా సంక్షేమ ద్వారా అర్లీ చైల్డ్ ఎడ్యుకేషన్ సెంటర్స్ ప్రారంభించి చిన్న వయసులోనే పిల్లలకు శిక్షణను ఇవ్వడమే కాకుండా మంచి అలవాట్లు నేర్పించడం అదేవిధంగా వారిలో క్రమశిక్షణ అలవర్చుటం చేస్తున్నామన్నారు. విద్య అనేది విలువలతో కూడినదిగా ఉండాలని ఆమె సూచించారు. అంతేకాకుండా నిధులు, ధనం, ఆస్తి ఏవైనా దొంగిలించబడతాయి కానీ చదువు, విద్య ఎప్పటికీ దొంగిలించబడదని గుర్తు చేశారు. దివ్యాంగ విద్యార్థులు పట్టుదలతో కృషిచేసి విద్యా ప్రమాణాలు పెంచుకొని విలువలతో కూడిన ఉజ్వల భవిష్యత్తు దిశగా కృషి చేయాలన్నారు. స్నేహ సొసైటీ లో చదువుకున్న విద్యార్థులు ఇప్పటివరకు సుమారు 30 మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం గర్వకారణం అన్నారు. అందుకే ప్రస్తుతం ఇక్కడ చదువుతున్న విద్యార్థులంతా విద్యను ఆపకుండా కొనసాగించాలని సూచించారు అంతేకాకుండా ఉద్యోగ అవకాశాల దిశగా కార్యచరణతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. స్నేహ సొసైటీ ద్వారా మానసిక దివ్యాంగులు జాతీయస్థాయిలో యోగా ద్వారా పేరు దించారని, స్వాతంత్ర దినోత్సవం రోజు మానసిక వికలాంగులు పెరేడ్ గ్రౌండ్ లో నృత్యం ద్వారా వారి ప్రతిభను చూపించారని చెప్పారు. దివ్యాంగులను తీర్చిదిద్దుతూ ప్రయోజకులుగా చేస్తున్న నిర్వాహకులు డాక్టర్ సూరి సిద్ధయ్య, ప్రిన్సిపల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, దివ్యాంగులకు విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది సేవలను ప్రశంసించారు.

TIMES OF VARTHA (05-09-2025)m_times of varha main (13-2).qxd 9/5/2025 5:36 AM Page 4



# దొంగతనాలకు కేరాఫ్‌గా చిన్నగూడూరు

- దొంగలు రాజ్యమేలుతున్నా అధికారులకు కనీస కదలిక లేదు
- ఎక్కడ చూసినా చోరీలు.. ప్రజలలో భయాందోళనలు..!
- అధికారులు నిర్లక్ష్యంతో బెంబేలెత్తుతున్న మండల ప్రజలు
- వెహికల్స్ చెకింగ్ సరే.. రాత్రి పెట్రోలింగ్ లేదా!
- వరుస చోరీలతో బెంబేలెత్తుతున్న ప్రజలు






"చిన్నగూడూరు మండలం దొంగల అడ్డాగా మారిపోయింది. వరుస దొంగతనాలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎక్కడ దొరికితే అక్కడ దొంగలు కొల్లగొడుతున్నారు. వ్యవసాయ బావులు, లాక్ చేసిన ఇళ్లు, వృద్ధుల ఇళ్లు, పంచాయతీ లైట్లు.. ఏది వదలట్లేదు వ్యవసాయ బావులు, తాళం వేసిన ఇళ్లు, వృద్ధుల ఇళ్లు, గ్రామపంచాయతీ లైట్లు, ఇళ్లలోని మోటార్లు,ఇలా ఏది వదిలిపెట్టకుండా దొంగలు ఎత్తుకుపోతున్నారు."

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధిటైమ్స్ ఆఫ్ వార్త

మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలంలో దొంగల అడ్డాగా మారిపోయింది. వరుస దొంగతనాలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎక్కడ దొరికితే అక్కడ దొంగలు కొల్లగొడుతున్నారు. వ్యవసాయ బావులు, లాక్ చేసిన ఇళ్లు, వృద్ధుల ఇళ్లు, పంచాయతీ లైట్లు.. ఏది వదలట్లేదు వ్యవసాయ బావులు, తాళం వేసిన ఇళ్లు, వృద్ధుల ఇళ్లు, గ్రామపంచాయతీ లైట్లు, ఇళ్లలోని మోటార్లు,ఇలా ఏది వదిలిపెట్టకుండా దొంగలు ఎత్తుకుపోతున్నారు. దీంతో మండల వాసులు బెంబేలెత్తుతున్నారు.

### సీసీ కెమెరాలు డమ్మీ లా మారాయి

సీసీ కెమెరాలు పనిచేయకపోవడమే దొంగలకు గ్రీన్ సిగ్నల్ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఉన్నా పని చేయడం లేదు.. అందుకే దొంగలు రెచ్చిపోతున్నారని ప్రజలు మండి పడుతున్నారు.

### దొంగలను పట్టుకోవడంలో ఫెయిల్

శాంతిభద్రతలు అస్తవ్యస్తం.. ప్రజల్లో ఆగ్రహం. దొంగలను పట్టుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని మండల ప్రజలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.

### ప్రజల్లో పెరుగుతున్న ఆగ్రహం

"దొంగలకు కట్టడి లేకపోతే ఇక రోడ్లపైకి వస్తాం" అని మండలంలో శాంతిభద్రతలు అస్తవ్యస్తం కావడంతో ప్రజలు రాత్రి పూట నిద్రపోవడానికే భయపడుతున్నారు. "దొంగలకు కట్టడి లేకపోతే ఇక ప్రజలే రోడ్లపైకి వస్తారు" అని హెచ్చరిస్తున్నారు. విషయం తెలుసుకున్న కొంతమంది ప్రజలు దొంగలకు కేరాఫ్‌గా చిన్న గూడూరు మండలం –అధికారులు సైలెన్స్‌గా ప్రజలు చెబుతున్న దుస్థితి మండలంలో నెల కొన్నది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సంబంధిత అధికారులు చర్య తీసుకుని నష్టపోతున్న రైతులను, ప్రజలను ఆదుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### పోలీసులు నిఘా పెట్టాలి
### బాధిత రైతు రమేష్



మా ఇళ్లలో మాకు సేఫ్టీ లేకపోతే.. దొంగలు పట్టుకోవడంలో అధికారులు విఫలమయ్యారు ఒకవైపు బావుల్లో మోటార్లు దొంగిలిస్తున్నారు..

### మా సామాన్లు మాకు రికవరీ చేపించలేదు
### బాధితరాలు దాసరి నిర్మల



సుమారు గత నెల రోజుల క్రితం మా ఇంట్లో దొంగలు పడ్డారని మేము స్థానిక పోలీస్ స్టేషన్ ని ఆశ్రయించి దరఖాస్తు ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు దొంగని పట్టుకోలేదు మా సామాన్లు మాకు రికవరీ చేపించలేదు. అధికారులు స్పందించిన న్యాయం చేయగలరని కోరుతున్నాం.

# సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి పర్యటనలో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు..



టైమ్స్ ఆఫ్ వార్త ఌ బాన్సువాడ:

ఇటీవల కామారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల సంభవించిన వరదల కారణంగా దెబ్బతిన్న పంట పొలాలు, రహదారులు నీట మునిగిన ప్రాంతాలను పరిశీలించి వరద బాధితులకు భరోసా కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం నాడు కామారెడ్డి జిల్లా పర్యటనకు విచ్చేశారు. ఈ పర్యటనలో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి దనసరి సీతక్క , పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ , జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ ,జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు , ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ తోపాటు ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి పర్యటనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



కామారెడ్డి జిల్లాలో ఇటీవల ఆగస్టు చివరి వారంలో కురిసినటువంటి భారీ వర్షాల కారణంగా కామారెడ్డి జిల్లాలో 44 వెల ఎకరాల పంట దెబ్బతిన్నట్టు అధికారులు వెల్లడి స్తున్నారు. అందుకని వరద ప్రభావిత ప్రాంతాలని పరిశీలించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎను ముల రేవంత్ రెడ్డి గురువారం నాడు కామారెడ్డి లో పర్యటించడం జరిగింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సీతక్క , మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ , ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ , మాజీ శాసన సభ్యులు బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

# బీడీ కార్మికులకు కామారెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

కామారెడ్డి జిల్లాలోని బీడీ కార్మికులందరికీ ఎలాంటి షరతులు లేకుండా జీవన భృతి బీడీ కార్మికుల పిఎఫ్. ఉన్నవారందరికీ జీవన భృతి మంజూరు చేయాలని. సిఐటియు.జిల్లా నాయకులు. సురేష్ గౌండ. రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బీడీ కార్మికులకు కామారెడ్డి ఎన్నికల డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం. ప్రతి ఒక్క బీడీ కార్మికులకు. ఇండ్లు. ఇండ్ల స్థలాలు. జీవన భృతి. ఆరోగ్య కార్డు లు మంజూరు చేయాలని. బీడీ కార్మికులందరికీ 22 రోజులు పని కల్పించే విధంగా బీడీ కారా□నా యజమాన్యానికి ఆదేశాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి సురేష్ గౌండ విజ్ఞప్తి చేశారు. ఇచ్చిన హామీని అమలు చేయకుంటే బీడీ కార్మి కులతో కలిసి దశల వారి పోరాటం చేయవలసి వస్తాదని సురేష్ గౌండ తెలియజేసినారు.

# ప్రత్యేక వైద్య శిబిరం ..

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ ఎస్సీ కాలనీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నాగులంచ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు .బీపీ, షుగర్ పరీక్షలతోపాటు జ్వరము, వైరల్ ఫీవర్ సంబంధించిన రోగాలను పరిశీలించి మందులను అందజేశారు. అనంతరం పరిశుభ్రత, తీసుకునే ఆహారంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాగులవంచ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వేణుమాధవ్, ఏఎన్ఎంలు సుజాత ,నర్సమ్మ , ఆశాలు గ్రామస్తులు గార్లపాటి కాంతారావు ,మందసామి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల్లో కొనసాగిన కుంకుమార్చనలు, అన్నదానాలు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా,9వ రోజైన గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లోని గణేష్ మండపాల వద్ద భక్తుల కోసం అన్నదానం, కుంకుమ అర్చనలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఎడపల్లి మండలంలోని వివిధ గణేష్ మండలి వద్ద గ్రామస్తులు నిత్యాన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా, నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాదాన్ని పంచిపెట్టారు. ముఖ్యంగా, భాపునగర్ గ్రామంలోని శ్రీ ఆంజనేయ గణేష్ మండపం వద్ద మహా కుంకుమ అర్చన, మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలకు కుంకుమ భరణిలతో కూడిన పూజా పాత్రలను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై, గణపతిని దర్శించుకుని,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి.

# ఎడపల్లి శ్రీ మాధవి స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సురేష్ కు గురుబ్రహ్మ పురస్కారం...




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

విద్యారంగంలో సేవలు అందిస్తున్న ఎడపల్లి శ్రీ మాధవి స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సురేష్‌ను గురుబ్రహ్మ పురస్కారంతో సత్కరించారు. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన 'ఉత్తమ ప్రధానో పాధ్యాయుడు' అవార్డు ప్రదానోత్సవంలో ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లోక్ సత్తా వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ చేతుల మీదుగా సురేష్ ఈ గౌరవాన్ని అందుకున్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రేరణగా నిలుస్తూ, పాఠశాల అభివృద్ధికి సురేష్ చేస్తున్న నిరంతర కృషిని డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ వేడుకలో ఫౌండేషన్ సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు. తమ ప్రాంతానికి చెందిన సురేష్‌కి ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించడం పట్ల ఎడపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ఎడపల్లి వద్ద రైల్వే ట్రాక్‌పై ఇరుక్కున్న భారీ ట్రకు భారీగా ట్రాఫిక్ జామ్...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

బోధన్–నిజామాబాద్ ప్రధాన రహదారిపై ఎడపల్లి మండల కేంద్రంలోని రైల్వే ట్రాక్ వద్ద గురువారం భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడుతో వెళ్తున్న ఒక ట్రక్కు ట్రాక్‌పై ఉన్న రాడ్‌లో ఇరుక్కుపోవడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో బోధన్–నిజామాబాద్ రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. నిజామాబాదు నుంచి బోధన్ వైపు బండరాళ్లతో వెళ్తున్న ఒక భారీ ట్రక్కు రైల్వే గేటును దాటే క్రమంలో గేటుపై ఉన్న రాడ్‌లో ఇరుక్కుపోయింది. సాధారణంగా,ఈ మార్గంలో భారీ వాహనాలు వెళ్లకుండా నిరోధించడానికి ఈ రాడ్‌ను ఏర్పాటు చేశారు. అయితే, ట్రక్కు డ్రైవర్ నిబంధనలను ఉల్లంఘించి ముందుకు వెళ్లడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనతో రైల్వే ట్రాక్‌కు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి తీవ్రమైన ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. వారు ఇరుక్కుపోయిన ట్రక్కును తొలగించి, ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. ఇదే ప్రాంతంలో గత కొద్దిరోజుల క్రితం కూడా ఓ భారీ వృక్షంతో వెళ్తున్న ట్రక్కు ఇరుక్కుపోయి ట్రాఫిక్ జామ్‌కు కారణమైంది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలని,వాహనదారులు నిబంధనలను తప్పక పాటించాలని పోలీసులు హెచ్చరించారు. ఈ మార్గంలో ప్రయాణించేటప్పుడు వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# శాంతియుత పండుగలు వాతావరణంలో జరుపుకోవాలి





### మంచిర్యాల ఏసిపి ప్రకాష్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ వినాయక మండపం సందర్శన

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-.

పండుగలు శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని మంచిర్యాల ఏసిపి ప్రకాష్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని వంద ఫీట్ల రోడ్డు లో అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించి, గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మెన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి లు ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. అనంతరం మంచిర్యాల ఏసిపి ప్రకాష్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా పండుగలు ఆధ్యాత్మికంగా, శాంతియుత మార్గంలో నిర్వహించుకోవాలన్నారు. ఐక్యతతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా వినాయక చవితి నవరాత్రోత్సవాలను, నిమజ్జనోత్సవాన్ని నిర్వహించుకోవాలని సూచించారు. తదనంతరం అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్ , మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి లు మాట్లాడుతూ, సామాజిక సేవలో అంజనీ పుత్ర ఎల్లప్పుడూ ముందుంటుదన్నారు. ఈ కార్యక్రమంలో అంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం, డైరెక్టర్ లు, స్థానిక సిఐ, ఎస్ఐ లు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# సింగరేణి నాలుగు గనులకు జాతీయ స్థాయి గుర్తింపు

**జాతీయస్థాయిలో ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు**

**కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి చేతుల మీదుగా స్వీకరించిన సింగరేణి సిఎండి**

**చక్కని పనితీరుతో మరిన్ని అవార్డులు సాధించాలి**

**సిఎండి ఎన్ బలరామ్**




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- పర్యావరణ హిత చర్యలు, సంక్షేమం, సౌకర్యాల కల్పనలో ఉత్తమ కంపెనీగా ఉన్న సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరానికి జాతీయస్థాయిలో 4 బొగ్గు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ను సాధించి తన ప్రతిభను మరోసారి చాటుకుంది. గురువారం ముంబయిలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సిఎండీ ఎన్ బలరామ్ ఈ అవార్డులను అందుకున్నారు. ప్రతిష్టాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్న గనులలో రామగుండం-3 ఏరియాకి చెందిన ఆర్జి ఓసిపి-1 ఎక్స్ టెన్షన్, ఇల్లందు ఏరియాకి చెందిన జేకే-5 ఓసిపి, భూగర్భగనుల్లో శ్రీరాంపూర్ ఏరియాకి చెందిన ఆర్కే-6 గని, ఆర్కే న్యూటెక్ గనులు కలవు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రతీ ఏడాది దేశంలో అత్యుత్తమ గనులకు స్టార్ రేటింగ్ ను ఇస్తూ, అత్యుత్తమ స్టార్ రేటు సాధించిన గనుల యాజమాన్యాలను అభినందిస్తూ, అవార్డులను అందిస్తూ ఉంటారు. ఈ ప్రక్రియను స్టార్ రేటింగ్ అంటారు. ఇలా స్టార్ రేటింగ్ ఇవ్వడం కోసం బొగ్గు గని పనితీరు, రక్షణ చర్యలు, నిర్వహణ, అక్కడ గల సౌకర్యాలు, పర్యావరణహిత చర్యలు, కార్మిక సంక్షేమం వంటి 84 అంశాలను పరిగణనలోనికి తీసుకుని, మార్కులను కేటాయించడం జరుగుతుంది. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రమాణాలు నెలకొల్పి, ఉన్న గనులలో పై 84 అంశాలను కేంద్ర బొగ్గు శాఖ నుండి వచ్చిన పరిశీలక బృందం సభ్యులు ప్రత్యక్షంగా పరిశీలించి, మూల్యాంకనం జరుపుతారు. ప్రాథమిక మూల్యాంకనం తర్వాత వీటి నుండి అత్యుత్తమ గనులను ఎంపిక చేస్తారు. ఇలా ఎంపిక చేసిన వాటిలో ఇంకా అత్యుత్తమమైన వాటిని మరో కమిటీచే ఎంపిక చేయడం జరుగుతుంది. మొత్తం 100 మార్కుల్లో 91 కన్నా ఎక్కువ మార్కులు సాధించిన గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ఇస్తారు. ఈ విధంగా సింగరేణి సంస్థలో ఈసారి నాలుగు గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడం అభినందనీయం. ఈ గనుల నిర్వహణ, పర్యావరణ చర్యలు, సంక్షేమ కార్యక్రమాలు, ఉత్పత్తి సాంకేతికత వంటి అంశాలలో ఉత్తమ ప్రమాణాలు పాటిస్తున్నందువల్లే ఈ అవార్డులు దీనిపై సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ తన హర్షం ప్రకటిస్తూ, గనుల యాజమాన్యాలకు, కార్మికులకు అభినందనలు తెలియజేశారు. ఈ ఏడాది గతంలో ఎప్పుడూ లేని విధంగా నాలుగు గనులకు 5 స్టార్ రేటింగ్ లభించడంపై హర్షనీయమన్నారు. ఇవే కాకుండా 14 గనులు 100 కు 80 నుండి 90 మార్కులు సాధించి, 4 స్టార్ రేటింగు ను అందుకోగా, 20 గనులకు 3 స్టార్ రేటింగ్ లభించడం విశేషం. గతంలో కొన్ని గనులకు 2 స్టార్ రేటింగ్లు కూడా లభించగా, ఈ సారి అన్ని గనులు సైతం తమ పనితీరును మెరుగుపరచుకుని, 3 స్టార్ రేటింగ్ సాధించడం విశేషం.

# విద్యారంగ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ, విద్యారంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని తాండూర్ మండలం తంగళ్ళపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో షెడ్యూల్డ్ తెగల సంక్షేమ వసతి గృహ ఏర్పాటు కొరకు మండల తహశీల్దార్ జ్యోత్స్న తో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్య వ్యవస్థ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం అన్ని సదుపాయాలు కల్పించి, నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందన్నారు. తాండూర్ మండలం తంగళ్ళపల్లి గ్రామంలో ఎస్టి సంక్షేమ వసతి గృహాన్ని ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు. అనంతరం తాండూర్ మండల కేంద్రంలో వినాయక నిమజ్జనానికి పెద్ద చెరువు ప్రాంతంలో జరుగుతున్న ఏర్పాట్లను రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డిసిపి ఏ భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, తహశీల్దార్ జ్యోత్స్న, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ లతో కలిసి పరిశీలించారు. వినాయక శోభాయాత్ర అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. నిమజ్జనం ప్రాంతంలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. తాండూర్ మండల కేంద్రంలోని ఐబి ప్రాంతంలో ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ మండలిని సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. నిమజ్జన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, నిమజ్జన ప్రాంతంలో లైట్లు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. మండలంలో ఏర్పాటు చేసిన వినాయక మండళ్లు రిజిస్ట్రేషన్ అయిన ప్రకారం ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులకు తావు లేకుండా రూట్ మ్యాప్ సిద్ధం చేయడం జరిగిందన్నారు. మండళ్ల నిర్వాహకులు మార్గదర్శకాలను పాటిస్తూ, నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి








**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

**ఆర్డీఓలు, తహసీల్దార్లతో వీ.సీ ద్వారా సమీక్ష జరిపిన కలెక్టర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటదివెంట ఆర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. గురువారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓలు, తహసీల్దార్లతో భూభారతిపై సమీక్ష నిర్వహించారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణ అయితే, అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, వెంట వెంటనే నోటీసులు జారీ చేస్తూ, క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని ఆదేశించారు. కాగా, హెల్త్ సబ్ సెంటర్ల భవన నిర్మాణాల కోసం అవసరమైన స్థలాలను గుర్తించాలని తహసీల్దార్లకు సూచించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇండ్లు కూలిపోయిన, పశు సంపద కోల్పోయిన బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం కింద వెంటనే పరిహారం అందేలా చూడాలన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ అర్హులకు ఆమోదం తెలుపాలని అన్నారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హత ఉన్న వారందరూ దరఖాస్తు చేసుకునేలా చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేసే ఈ పథకం కింద ఏకమొత్తంలో 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. ఈ పథకం కింద వచ్చే దరఖాస్తులను విచారణ చేసి త్వరితగతిన ఆర్డీవో లకు పంపించాలని తహసీల్దార్లకు సూచించారు. కాగా, గ్రామ పాలన అధికారులుగా ఎంపికైన వారు నియామక పత్రాల కోసం ప్రత్యేక బస్సులలో సకాలంలో హైదరాబాద్ హైటెక్స్ చేరుకునేలా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో బోధన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిజ్ఞాన్ మాల్వియా, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, అన్ని మండలాల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి గణేష్ మండపం వద్ద సామూహిక కుంకుమార్చన మహోత్సవం...



టైమ్స్ ఆఫ్ వార్త ॥ బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని సంగమేశ్వర కాలనీ మొదటి రోడ్లో కొలువుదిరిన శ్రీ సాయి గణేష్ మండపం వద్ద గురువారం నాడు ఆచార్యులు శ్రీనివాసరావు కులకర్ణి మం త్రో చరణాల నడుమ కాలనీ మహిళలచే సామూహిక కుంకుమార్చన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి పూజ విధానాన్ని భక్తులకు వివరించారు. ఆధ్యాత్మిక చింతన పెంపొందించుకునేందుకు అవసరమగు పలు సూచనలు సలహాలు అందించారు. శ్రీ సాయి గణేష్ మండలి యూత్ అధ్యక్షుడు జగన్నాథం వంశీతో పాటు కాలనీవాసులు మంద గొల్ల రేణుక- బాగన్న, స్వరూప- రాజు, కృష్ణవేణి -వేణుగోపాల్, తోపాటు మహిళలు, యూత్ సభ్యులు, కాలనీవాసులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**కేంద్రీయ విద్యాలయంలో మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్**

**విద్యార్థులే ఉపాధ్యాయులు మారిన వేళ**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

మహబూబాబాద్ జిల్లా న్యూస్: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక కేంద్రీయ విద్యాలయంలో గురువారం జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ప్రతి యేడాది సెప్టెంబర్ 5న జరిగే ఈ కార్యక్రమం..రేపు మహ్మద్ ప్రవక్త జననం మిలాద్ ఉన్ నభి సెలవు దినం కావడంతో ఒక రోజు ముందుగానే టీచర్స్ డే జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని అన్నారు. అలాగే భాధ్యత తో కూడకున్నదని అన్నారు. విద్యార్థులకు విద్యా బోధన తో పాటు సమకాలీన విషయాలపై అవగాహన కొరకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుంచే ఎదిగి భారత రాష్ట్రపతి గా రాణించారని గుర్తుకు తెచ్చారు. ప్రతి ఒక విద్యార్థి ఉపాధ్యాయుల చే కీర్తించబడాలని కోరారు. అనంతరం ప్రతి తరగతి గదుల్లో విద్యార్థులు ప్రిన్సిపాల్ చే టిచర్స్ డే సందర్భంగా కేకు కత్తిరింపజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రీతా చౌహాన్, టాన్జి డొల్మామా, దుర్గా ప్రసాద్, రీతేష్,సతీష్ చౌదరి, భాస్కర్,సాగర్, యాసిన్,అమన్ పాషా,తాజ్ పాషా,శ్రీలత,శ్రీరేఖా,బాబా ఫీరోజ్,శృతి,శుక్లా,శర్మా,సుమిత్,మోహసిన్, జితేంద్ర భాగ్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పర్యావరణ హిత శ్రీ సిద్ధి వినాయకునికి ప్రత్యేక పూజలు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పర్యావరణహిత శ్రీ సిద్ధి వినాయక మండలి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహణ సమీక్ష సమావేశం నిర్వహించారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, ఉత్సవ కార్యనిర్వాహక అధ్యక్షుడు గుండేటి యోగేశ్వర్ లు మాట్లాడుతూ, శుక్రవారం ఉదయం నవరాత్రి పూజలు అందుకున్న వినాయకుని లడ్డు, కలశం లకు వేలం పాట నిర్వహించి, అనంతరం దాతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తదనంతరం ప్రత్యేకమైన ఏకరూప దుస్తులు,ప్రకృతి మిత్ర పదార్థాలతో అలంకరించిన వాహనంలో శోభయాత్ర , నిమజ్జనం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమావేశ అనంతరం కమిటీ ఆధ్వర్యంలో 500 మంది భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. నిత్య అన్నదానం,అల్పాహారం వివిధ సేవ పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ నాయకులు పొన్న మల్లయ్య, సైండ్ల మొండయ్య, కస్తూరి నాగేశ్వర్, భూముల రామ్మోహన్, హబీబ్ హుస్సేన్, శ్రీపతి బాబురావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఈవిఎంల భద్రత దిశగా పటిష్టమైన చర్యలు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత దిశగా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం సాధారణ తనిఖీలలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల ఈవిఎం గోదామును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఈవిఎం గోదాము వద్ద భద్రత సిబ్బందితో పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సిసి కెమెరాలతో నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రామచందర్, సంబంధిత అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (05-09-2025)m_times of varha main (13-2).qxd 9/5/2025 5:36 AM Page 6

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం, 05-09-2025



# కాంగ్రెస్ వైఫల్యం వల్లనే రైతులకు యూరియా కష్టాలు

## బిజెపి రాష్ట్ర నాయకుడు రఘునాథ్ వెరబెల్లి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం వలనే నేడు రాష్ట్రంలోని రైతులకు యూరియా దొరకడం లేదని బిజెపి రాష్ట్ర నాయకుడు రఘునాథ్ వెరబెల్లి ఆరోపించారు. రైతులకు యూరియా అందుబాటులోకి తేవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట్ పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా లక్షెట్టిపేట్ పట్టణంలోని ఉత్కూరు చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, అనంతరం చౌరస్తా నుండి మండల తహశీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి, మండల తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం రఘునాథ్ మాట్లాడుతూ, రాష్ట్ర రైతులు ఎదుర్కొంటున్న యూరియా సమస్యను పరిష్కరించి, రైతులకు యూరియాను అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు 2 లక్షల రూపాయల పూర్తి రుణ మాఫీ, కౌలు రైతులకు 12 వేల రూపాయలు, మహిళలకు నెలకు 2500 రూపాయలు, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి, పెన్షన్ల పెంపు వంటి హామీలను అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కృత్రిమంగా యూరియా కొరత సృష్టించి, రైతులకు అధిక ధరలతో అమ్ముతున్నారని ఆరోపించారు. మంచిర్యాల నియోజకవర్గ రైతులకు సరిపడా యూరియా అందించడంలో స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పూర్తిగా విఫలం అయ్యారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చి, ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు దాటిన ఇప్పటి వరకు మహిళలకు నెలకు 2500 రూపాయలు, పెన్షన్ల పెంపు, నిరుద్యోగ భృతి వంటి హామీలు అమలుకు నోచుకోలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చాలని, అదే విధంగా రైతులకు సరిపడా యూరియా అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వీరమల్లు హరి గోపాల్, నాగిరెడ్డి హేమంత్ రెడ్డి, గడ్డం స్వామి రెడ్డి, ఎనగందుల కృష్ణ మూర్తి, ముత్తె సత్తయ్య, రమేష్ జైన్, గుండా ప్రభాకర్, బొప్పు కిషన్, బియ్యాల సతీష్ రావు, మాధవరపు వెంకట రమణ రావు, సామ వెంకట రమణ, బొక్కనపల్లి సతీష్, రాజేందర్, రాజా గురువయ్య, వేముల మధుకర్, తులసి, తోట సతీష్ లు పాల్గొన్నారు.

# పెద్ద మల్లారెడ్డిలో శ్రీ గణేష్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం ..



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

భిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డిలో శ్రీ గణేష్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో విగ్రహ దాత రాచకొండ నర్సింలు, లడ్డు దాత గోల్కొండ బాల్ లింగం, వంగూరు భాను, అన్నదానం కార్యక్రమానికి గణేష్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు నేటితో 9వ వార్షికోత్సవం పూర్తి అయినా సందర్భంగా వినాయక మండపంలో పూజలతో ప్రతిరోజు గణేష్ వద్దభజన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వంగూరు సాయి చరణ్, గోలకొండ భరత్, జంద్రు సాత్విక్, ఎర్వ సాయి, ఎర్వ శ్రావణ్, బత్తుల జయ్, నవచైతన్య యూత్,సభ్యులు అన్నదానం కార్యక్రమానికి సహకరించిన, మరియు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని శ్రీ గణేష్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు ప్రజలకు ధన్యవాదములు తెలిపారు.



# షైన్ హై స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని రావినూతల షైన్ హై స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. సెప్టెంబర్ ఐదవ తారీకు హాలిడే అవడంతో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు టీచర్స్ డే ని ఉద్దేశించి ఉపాధ్యాయులు, పిల్లలు ప్రసంగాలు ఇచ్చారు...ఈ కార్యక్రమానికి ఎంఈఓ దామాల పుల్లయ్య ,ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయులు అందరు పిల్లల్ని ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దాలని, మంచి లక్ష్యాలతో పిల్లలు సమాజంలో అడుగుపెట్టడానికి స్ఫూర్తి ని ఇవ్వాలని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్, ఒక గొప్ప ఉపాధ్యాయుడు అని, ఆయనని ఆదర్శం గా తీసుకుంటే దేశ భవిషత్తు తీర్చి దిద్దొచ్చు అని అన్నారు... ఉపాధ్యాయులు అందరు పిల్లల భవిషత్తు కు బంగారు బాటలు వేయాలని, దేశ ప్రగతి తరగతి గదిలో నే ఉన్నదని అన్నారు...ఈ కార్యక్రమం లో ఎంఈఓ దామాలపుల్లయ్య



,కరెస్పాండంట్ అన్సార్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు, ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ తో సమావేశమైన ఏరియా జిఎం రాధాకృష్ణ



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఏరియా నూతన జిఎం గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎన్ రాధాకృష్ణ గురువారం నస్పూర్ లోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి, ఆయనతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియాలోని కేకే ఓసిపి ఆర్ అండ్ ఆర్, భూసేకరణ సమస్యలపై కలెక్టర్ తో చర్చించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో జిల్లా అటవీశాఖ అధికారి (డిఎఫ్ఓ) శివ ఆశిష్ సింగ్ ను సైతం ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందించి, ఆయనతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏరియా లోని రామకృష్ణాపూర్ లోని ఆర్కే ఓసిపి ఫారెస్ట్ ల్యాండ్ డైవర్షన్ గురించి చర్చించారు.

# వినాయక మండలి ఆధ్వర్యంలో అన్నదానం





టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-.

పట్టణంలోని ఎస్వీ టెంపుల్ ఏరియాలో ఓం శ్రీ వరసిద్ధి వినాయక మండలి ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గత 11 సంవత్సరాలుగా హిందూ, ముస్లిం, క్రిస్టియన్ లు ఐక్యమత్యంతో ఏరియాలో వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవడం విశేషం. ఏరియాలోని హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు అందరూ కలిసిమెలిసిగా వినాయక నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటున్నారు. ఈసందర్భంగా వినాయక మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మతసామరస్యాలకు ప్రతీకగా హిందూ,ముస్లింలు ఐక్యమత్యంతో వేడుకలు నిర్వహించుకోవడం అభినందనీయమని కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వినాయక మండలి కమిటీ సభ్యులు జాడ క్రాంతి కుమార్,మహ్మద్ ఖాసీం, మేకల సాయికుమార్, రాం ఓవదేశ్, ఎండి నజీమ్, కిందింటి కుమార్, మేకల అరుణ్, దేశమల్ల సిద్దార్థ, భీమా గణేష్, జాడ కీర్తీ కుమార్,బబ్బెర విజయ్, నన్నపురాజు శ్యాంసుందర్, ఐలవేని ఈశ్వర్, కౌట్ల వెంకటేష్, భీమా గణేష్,రాజు శర్మ, శివ శర్మ, మహిళలు, భక్తులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా కమిటీలో ఇరువురికి స్థానం..

## జిల్లా కార్యవర్గ సభ్యులుగా మార్త కుమారస్వామి, కోలేటి శివప్రసాద్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

భారతీయ జనతా పార్టీ జిల్లా కమిటీలో పట్టణానికి చెందిన ఇరువురికి జిల్లా కార్యవర్గ సభ్యులుగా స్థానం లభించింది. బుధవారం ప్రకటించిన జిల్లా కమిటీలో పట్టణానికి చెందిన బిజెపి పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మార్త కుమారస్వామి, పట్టణ నాయకుడు కోలేటి శివప్రసాద్ లను జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా కుమారస్వామి, శివప్రసాద్ లు మాట్లాడుతూ, జిల్లా కార్యవర్గ సభ్యులుగా పదవి



బాధ్యతలు అప్పగించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్, రాష్ట్ర నాయకుడు రఘునాథ్ వెరబెల్లి, జిల్లా ప్రధాన కార్యదర్శి, చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్ లకు పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ కమిటీ నాయకులకు, కార్య కర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామన్నారు. బిజెపి రాష్ట్ర,



జిల్లా నాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంతో పాటు కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పద కాలను ప్రజలకు వివరించి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వారిని పలువురు స్థానిక నాయకులు అభినందించారు.

# మెరుగైన వనరుల ఏర్పాటుతో భావితరాలకు నాణ్యమైన విద్య : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## అత్యాధునిక వసతులతో సుమారు 25 ఎకరాలలో

## యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం

## చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు

## అవసరమైన సదుపాయాల కల్పన

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల

## నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం ప్రభుత్వం చేపట్టిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.గురువారం . బోనకల్ మండలం లక్ష్మీపురంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ ప్రాంతాలను తిరుగుతూ పనుల నాణ్యతను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. భవనాల నమూనా మ్యాప్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,మధిర నియోజకవర్గం ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే విద్యా వ్యవస్థకు ప్రపంచానికి పోటీ పడే విధంగా మన విద్యార్థులను తయారు చేసుకునేందుకు అవసరమైన ప్రణాళికలు, మౌళిక వసతులు ఏర్పాటు చేసుకోవాలని, భవిష్యత్తులో ఉత్తమమైన చదువు అందించే ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ఉమ్మడి కుటుంబంలా అందర్నీ కలుపుకొని ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో సమీకృత విద్యా సంస్థలను ఏర్పాటు చేసి అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించే సంకల్పానికి అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తాయని, పేదపిల్లల బంగారు భవిష్యత్తుకు నాణ్యమైన నిర్మాణ పనులను పూర్తి చేసి సకాలంలో అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. త్వరితగతిన వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేసి పిల్లలకు అందుబాటులో తీసుకురావాలని నిర్మాణ సంస్థను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బోనకల్ తహసీల్దారు రమాదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాలు నిర్వహించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి/మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యాధికులందరూ తమ పరిధిలోని రెసిడెన్షియల్ పాఠశాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత ఆదేశానుసారం గురువారం పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాల అదేవిధంగా జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని మైనార్టీ ఆశ్రమ పాఠశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి, అనంతరం అవగాహన సదస్సు నిర్వహించారు. మందమర్రిలో నిర్వహించిన వైద్య శిబిరంలో మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాలలో సుమారు 51 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించగా, అందులో 8 మంది రక్త నమూనాలు అడికేట్ లతో పరీక్షలు నిర్వహించి, ఈ పరీక్షల్లో ఎలాంటి మలేరియా, డెంగ్యూ పాజిటివ్ లు నిర్ధారణ కాలేదని వైద్యాధికారులు తెలిపారు. అదేవిధంగా 14 మందికి చర్మ సంబంధిత అలర్జీకి సంబంధించిన చికిత్సలు చేయడం జరిగిందని, ముగ్గురిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించి ఐవి ఫ్లూట్ లతో చికిత్స అందించడం జరిగిందని వివరించారు. అదేవిధంగా పాఠశాలలో డ్రైడే తో పాటు కిచెన్ ను పరిశీలించి, దోమల మందు పిచికారి చేయడం జరిగిందని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో పట్టణ వైద్యాధికారి డాక్టర్ రమేష్, డాక్టర్ మానస, ఆర్బిఎస్కే వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని మైనార్టీ గురుకుల బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో సైతం గురువారం వైద్య శిబిరం, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 212 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అందులో 15 మందికి జ్వరాలుగా గుర్తించి, అడికేట్ లతో పరీక్షలు నిర్వహించి, ఎలాంటి పాజిటివ్ కేసులు నిర్ధారణ కాలేదని వైద్యాధికారులు తెలిపారు. అదే విధంగా చర్మ సంబంధిత, కంటికి సంబంధిత, ఇతర సమస్యలతో బాధపడుతున్న మొత్తం 24 మందిని గుర్తించి, వైద్య శిబిరంలో చికిత్స అందించడం జరిగిందన్నారు. ఈసందర్భంగా పాఠశాలలో సైతం డ్రైడే తో పాటు దోమల మందు పిచికారి చేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ సుచరిత, ఆర్బిఎస్కే సిబ్బంది పద్మ, డిపిహెచ్ఎన్ వైద్య సిబ్బంది, ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ రెండు ఆశ్రమ, రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులు ఎలాంటి సివియర్ కండిషన్స్ తో లేరని వైద్యాధికారులు తెలిపారు. జిల్లా వైద్యాధికారి సూచన మేరకు ఈ పాఠశాలలో మూడు రోజులపాటు వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
05-09-2025


# నిజామాబాద్ రైల్వే సమస్యలపై జిఎంకు జడ్ ఆర్‌యుసిసి జగదీశ్వరరావు వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సౌత్ సెంట్రల్ రైల్వే జోనల్ స్థాయి జెడ్ ఆర్ యు సి సి సికింద్రాబాద్ రైల్ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి సభ్యులు నిజామాబాద్ రావులపల్లి జగదీశ్వరరావు హాజరై మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవకు సౌత్ సెంట్రల్ రైల్వే ప్రాముఖ్యతను వారు చేస్తున్న కార్యక్రమాలు ప్రయాణికుల సౌకర్యాలు తెలుపుతూ సభ్యులు మరిన్ని సేవా సౌకర్యాల గురించి తగు సూచనలు చేశారని తెలిపారు. నిజామాబాద్ తరఫున జగదీశ్వర్ రావు సమగ్ర వినతి పత్రాన్ని 9 డిమాండ్లతో సమర్పించారు. పగటిపూట సికింద్రాబాద్ ముంబై వైపునకు ట్రైన్ సదుపాయం కల్పించాలని, నాందేడ్ వరకు వస్తున్న వందే భారత్ ను నిజాంబాద్ వరకు పొడిగించాలని, తిరుపతికి వందే భారత్ సౌకర్యం కల్పించాలని ఆర్మూర్ డిచ్పల్లి మధ్య ట్రాక్లింగ్ కల్పించి రైల్వే బైపాస్ నివారించి భూసేకరణలోని ప్లాట్ యజమానులను రక్షించాలని తపోవని ఎక్స్ప్రెస్, హైకోర్టు ఎక్స్ప్రెస్, పూణే, ముంబై ఎక్స్ప్రెస్ బెంగళూరు ఢిల్లీ ధర్మాబాద్ నాందేడ్ ల నుంచి నిజామాబాద్ వరకు పొడిగించాలని డిమాండ్ చేశారు. ట్రాఫిక్ కు అనుకూలంగా ముంబై సికింద్రాబాద్ కు మరో రైలు నడపాలని గూడ్స్ షెడ్ మరోచోటికి తరలించాలని, నిజామాబాద్ స్టేషన్ ను లిఫ్ట్, సీసీ కెమెరాలు, స్కానింగ్, ప్రయాణికుల వసతులు తదితర సకల సౌకర్యాలతో త్వరలో అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రయాణికుల భద్రత చర్యలు తీసుకోవాలని కోరారు. వీటన్నింటికి జనరల్ మేనేజర్ సానుకూలంగా విని వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముద్కేడ్ నుంచి త్వరిత గతిలో జరుగుతున్న డబ్లింగ్ పనులు, ఆర్ఓబి పనులు పూర్తయితే మరిన్ని రైళ్లు నిజామాబాద్ కు వస్తాయని మేనేజర్ శ్రీవాస్తవ తెలిపారు.

# పంట నష్ట పరిహారం, దెబ్బతిన్న రోడ్లు వంతెనలకు నిధులు ఇవ్వాలి

## సిఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే భూపతి రెడ్డి వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



రైతుల పంటకు నష్టపరిహారం, దెబ్బతిన్న రోడ్లు వంతెనలకు నిధులు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి వినతి పత్రం అందజేశారు. గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల కురిసిన అతివృష్టి వర్షాల వల్ల రూరల్ నియోజకవర్గంలో భారీగా వరద నష్టం జరిగిందని, రైతులకు త్వరగా పంట నష్ట పరిహారం ఇవ్వాలని, 24778 మంది రైతులు జిల్లాలో వరదకు ప్రభావిత అయ్యారని, 48,429 ఎకరాల్లో పంటనష్టం జరిగిందని, 1026 ఎకరాల్లో ఇసుక మేట వేసిందన్నారు. అలాగే వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, వంతెనలు, కల్వర్టులు, చెరువులు మరియు వ్యవసాయ కరెంట్ సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని ముఖ్యమంత్రిని కోరారు. దీనికైయ్యే వ్యయం రూ.223 కోట్లను మంజూరు చేయాలని, కామారెడ్డికి వచ్చిన సిఎం రేవంత్ రెడ్డిని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి వినతిపత్రంలో కోరారు. దీనిపై సిఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల అధికారులతో 10 రోజుల్లో ఇరిగేషన్, విద్యుత్ శాఖ, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ, రోడ్లు భవన శాఖల సమావేశాన్ని హైదరాబాద్ లో నిర్వహించి పంట నష్టం పై, ఇతర మౌలిక సదుపాయాల పునరుద్ధరిస్తామని విలేకరుల సమావేశంలో తెలిపారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఎక్కడెక్కడ వరద వల్ల నష్టం జరిగిందో వరద భాదితులను ప్రభుత్వం ఆదుకుంటుందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారని, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి తెలిపారు.

# నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో ప్రత్యేక భజన కార్యక్రమం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో కొనసాగుతున్న వినాయక పూజ మహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు భజన కార్యక్రమం జరిగింది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్క్లబ్లో నెలకొల్పిన గణపతి ప్రత్యేక పూజలు అందుకున్నారు. ప్రతి ఏడూ వినాయకుని నెలకొల్పే అనవాయతి వస్తోంది. అందులో భాగంగానే ఈ సంవత్సరం సైతం వినాయక చవితి రోజు నిజామాబాద్ ప్రెస్క్లబ్ లో ఆశీనుడైన విఘ్నేశ్వరుని నెలకొల్పారు. ఈ బుధవారం మధ్యాహ్నం జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో ప్రత్యేక భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైట్ల సుబ్బారావు, ప్రముఖ ఆధ్యాత్మిక గాయకులు అవినాష్ సుబేదార్, మేఘన సుబేదార్, వాయిద్య కారుడు, గాయకుడు సంతోష్ సుబేదార్, అశోక్, భగవాన్దాస్, భక్తి గీతాలను ఆలపించారు. జర్నలిస్టు ప్రమోద్ తో పాటు అశోక్, సంతోష్ తమ సంగీత వాయిద్యాల భక్తి గీతాలుకు సంగీతం అందించారు. రెండు గంటల పాటు సాగిన భజన కార్యక్రమం జర్నలిస్టులతో పాటు భక్తులను కట్టుకుంది. బుధవారం రోజు ప్రముఖ దినపత్రిక ప్రతినిధి అన్నం ఆంజనేయులు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడంతోపాటు ఆంజనేయులు అన్న ప్రసాద వితరణ కావించారు. భక్తులు జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాను పొంది అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. వినాయక భక్తులను వినాయక గీతాలు భజన కార్యక్రమం అంతగా ఆకట్టుకుంది. భజన బృందాన్ని నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణ, ఇతర జర్నలిస్టుల ఆధ్వర్యంలో భజన బృందాన్ని శాలువతో సత్కరించారు.

# కొండకల్‌లో గణపయ్య ప్రత్యేక పూజలు.. అన్నదానం

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి



శంకర్‌పల్లి మండల కొండకల్‌లో శివాజీ సేన ఆధ్వర్యంలో శుక్రవారం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి మొయినాబాద్ జెడ్పీటీసీ కాలే శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భక్తిశ్రద్ధలతో తెలుగు సాంప్రదాయాల ప్రకారం పండుగలు జరపాలి. పోలీసుల సూచనలు పాటిస్తే నిమర్జనాలు శాంతియుతంగా సాగుతాయి. ఆకలితో బాధపడుతున్న వారికి ఉపయుక్తంగా ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలి అని తెలిపారు. తరువాత శివాజీ సేన ఆధ్వర్యంలో నాయకులకు శాలువాలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు మోత్కుపల్లి మహిపాల్, మన్నె వెంకటేష్, గుత్తి ఆనంద్, రాఘవేందర్, అజార్, సాయి కుమార్, ఉమాకాంత్, గ్రామ పెద్దలు, శివాజీ సేన సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# గురువులకు ఘనంగా సన్మానం చేసిన వర్కింగ్ ప్రొఫెషనల్ విద్యార్థులు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్పల్లి

హైదరాబాద్ నగరంలోని ప్రతిష్టాత్మకమైన జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో ఘనంగా టీచర్స్ డే ను నిర్వహించారు. జేఎన్ టి యూ లో బీటెక్ చదువుతున్న వర్కింగ్ ప్రొఫెషనల్ కోర్సు చేస్తున్న విద్యార్థులందరూ మెకానికల్ విభాగంలోని సెమినార్ హాల్లో తమకు బోధిస్తున్న మెకానికల్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ నాగ శారద, రాంజీ, డాక్టర్ వసంత్ కుమార్, స్రవంతి, అజయ్, శంకర్ గౌడ్, భ్రమర, కిషన్, కిషోర్, రవి అధ్యాపకులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు వెంకటరామయ్య, శీను దేవారపు, సి హెచ్ వి రామారావు, కిరణ్ శిష్లా తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ శోభయాత్రలో డీజేల నిరాకరణ...

## పోలీసులపై నీలా గ్రామస్తుల ఆగ్రహం...

## నిమర్జనం చేయకుండా రథాల్లో నిలిపివేసిన నిర్వాహకులు...

## ఎట్టకేలకు తగ్గిన పోలీసులు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్

నిజామాబాద్ జిల్లా,రెంజల్ మండలంలో గణేష్ మండపాల్లో గణపతి విగ్రహాలను ప్రతిష్టించిన ఉత్సవ నిర్వాహకులు పోలీసులు డీజే సౌండ్స్ పై ఆంక్షలు విధించడంతో నిరసన వ్యక్తం చేశారు. విగ్రహాలను శోభాయాత్రకు తరలించకుండా నిలిపివేశారు. రెంజల్ మండలంలోని నీలా గ్రామంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా గురువారం ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రతి ఏటా డీజే సౌండ్స్ తో గణేష్ నిమజ్జనం నిర్వహిస్తుంటామని, ఈసారి పోలీసులు డీజేలకు అనుమతి నిరాకరించారని గ్రామస్తులు, మండప నిర్వాహకులు అన్నారు. డీజే సౌండ్స్ తో గణనాధుడికి వీడ్కోలు పలకాలని తాము సిద్ధపడితే పోలీసులు అడ్డుకోవడం సరికాదని వారు నిరసన వ్యక్తం చేశారు. డీజే సౌండ్స్ ని ఇతర గ్రామాలనుండి తీసుకువస్తున్నప్పుడు పోలీసులు అడ్డుకుని వారి చర్యలను నిరసించారని, పోలీసుల చర్యలను వ్యతిరేకిస్తూ ప్రజలు, గ్రామ పెద్దలు, యువకులు శోభయాత్ర కోసం అలంకరించిన రథాల్లో గణపతి విగ్రహాలను ఉంచి, శోభాయాత్రను మధ్యలోనే నిలిపివేశారు. డీజేలకు అనుమతి ఇస్తేనే నిమజ్జనం చేస్తామని మండప నిర్వాహకులు పట్టుబట్టారు. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు, గ్రామ పెద్దలు పరిస్థితిని చక్కదిద్దే దిశగా ప్రయత్నాలు చేసినా ఫలించకపోవడంతో ఎట్టకేలకు పోలీసులు డీజే సౌండ్ లకు అనుమతులు ఇచ్చారు. దీంతో రాత్రి ఎనిమిదిన్నరకు ఆయా మండపాల నిర్వాహకులు డీజే లతో శోభయాత్ర లను ప్రారంభించారు..

# సిపిఐ నాయకుల నివాళులు.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండలం లచ్చగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకులు కొప్పుల బుచ్చయ్య దశదిన ఖర్మ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి ,సిపిఐ జిల్లా కార్యవర్గం సభ్యులు కొండపర్తి గోవిందరావు ,ఏపూరి రవీంద్రబాబు కూచిపూడి రవి, సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సిపిఐ మండల నాయకులు సింగారపు సత్యనారాయణ, కొండపర్తి బాలాజీ ,షేక్ దస్తగిరి తాళ్లరి యాదగిరి ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతంగానికి నష్టపరిహారం అందించాలి

## ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పంట నష్టపోయిన రైతంగానికి నష్టపరిహారం అందించాలని నిజాంబాద్ జిల్లా కేంద్రంలో ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య, కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షానికి రైతాంగం వేసుకున్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని వారన్నారు. చెరుకు మొక్కజొన్న పత్తి సోయా పెసరి మినుములతో పాటు ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయని ఆయన అన్నారు. భారీ వర్షాలకు 34 చెరువులు తెగడం గండ్లు పడడం జరిగిందని దీని మూలంగా గ్రామాలలో నీరు చేరి వందలాది పాత ఇల్లు గుడిసెలు రేకులు కూలిపోయాయి అన్నారు. ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లిందని అధికారులు వేసిన ప్రాథమిక అంచనా ప్రకారమే 21 మండలలోని 48 వేల 429 ఎకరాల్లో పంట దెబ్బతిన్నాయని, ఒక వెయ్యి 26 ఎకరాల్లో ఇసుకమెట్ట పెట్టిందని తెలిపారని అన్నారు. గోదావరి మంజీరా పరివాహ ప్రాంతాల్లో వరద ముప్పు వచ్చింది మందర్న, ఖాజాపూర్, అంగర్గా, బిక్ నెల్లి, కందుగాం, కందకుర్తి, తాడ్ బీలోలి, నిజాంబాద్ రూరల్ లో సిరికొండ మండల కేంద్రంలో కొండూరు, గడ్కోలు, పెద్దవాల్గోట్, వాడి, బడా భీమ్గల్, గ్రామాలలో తీవ్ర నష్టం జరిగిందని ఆయన అన్నారు. రోడ్లు తెగిపోయి కరెంటు వైర్లు ట్రాన్స్ఫార్మర్లు దెబ్బ తిన్నాయని జిల్లాలో అపార నష్టం జరిగిందని ఆయన వివరించారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించి గ్రామాలలో యుద్ధ ప్రాతిపదిక పైన పంటలు నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి వారి అప్పులను మాఫీ చేయాలని ఇతర పంటలకు కూడా నష్టపరిహారం ఇవ్వాలని కూలిన ఇళ్లకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి, విట్టల్, బి. సాయిలు, బాబురావు, వేల్పూర్ గంగారాం, గంగాధర్, కె. గోపాల్ పాల్గొన్నారు.

# ఎడపల్లి మండలంలో ఘనంగా గణనాథుని నిమజ్జనం



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో గురువారం గణనాథుని నిమజ్జన శోభాయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. నిమజ్జనం కోసం రథాలను పూలమాలలు, విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు. గ్రామాలలోని వీధుల గుండా నిమజ్జన శోభాయాత్రలు సాగాయి. జానకంపేట్, ఏఆర్‌పి క్యాంప్, పోచారం, దుబ్బతండ, ఎడపల్లి నయాబాది, జంలం, బ్రాహ్మణపల్లి, అంబం, ధర్మారం, వడ్డేపల్లి తదితర గ్రామాల్లో గణేష్ నిమజ్జన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు భారీగా అన్నదానాలు, లడ్డూ వేలం పాటలు నిర్వహించారు. లడ్డూ వేలంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొని పోటీపడి లడ్డూలను సొంతం చేసుకున్నారు. వినాయక నిమజ్జన రథాల ముందు యువకులు, పిల్లలు చేసిన నృత్యాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గురువారం సాయంత్రం ప్రారంభమైన శోభాయాత్ర శుక్రవారం ఉదయం వరకు కొనసాగింది. ఆయా గ్రామాల్లోని చెరువుల్లో గణనాథుని నిమజ్జన కార్యక్రమాలు శాంతియుతంగా జరిగాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ముత్యాల రమ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామపెద్దలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి యోగసన పోటీలకు జిల్లా యోగా సాధకులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి యోగా ఛాంపియన్షిప్ పోటీలకు నిజామాబాద్ జిల్లా సాధకులు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి. బాల శేఖర్ తెలిపారు. నిర్మల్ లో ఈనెల 5 నుంచి 7 వరకు జరనున్న 6వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, జూనియర్ బాలబాలికల యోగాసన పోటీలకు జిల్లా నుంచి 20 మంది యోగా సాధకుల జాబితాను వెల్లడించారు. వీరితో పాటుగా టెక్నికల్ అఫీషియల్స్ 7గురు జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ నుంచి రాష్ట్రస్థాయి పోటీల్లో న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించరున్నారన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన వారిలో సబ్ జూనియర్ బాలికల విభాగంలో తనయానలే, తన్వినాలే, ఎం. అక్షర, ఎం. శ్రద్ధ, ఎన్. శరణ్య, ఎం. శరణ్య, పి. వజ్ర, సబ్ జూనియర్ బాలుర విభాగంలో కే. సృజన్ కుమార్, డి. శివలింగ, డి. వెంకటేష్, జి. లక్ష్మీనారాయణ, ఎం. అనుష్మత్, జూనియర్ బాలికల విభాగంలో పి. ఆసిత, జి. లక్ష్యస్వి, పి. హాసిని, ఏ. గీతిక, జూనియర్ బాలుర విభాగంలో ఏ. విశాల్, ఎం. ఎజికేయ ఫ్రాన్సిస్, ఎన్. తేజస్, కే. శివకుమార్ ఉన్నారు. ఈ విధంగా జిల్లా నుంచి కోచ్ గా ఎం. ఉమారాణి, డి. శివ కుమార్ లు వ్యవరిస్తున్నారు. క్రీడాకారులఅందరిని నిజామాబాద్ జిల్లా యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు రామచంద్రమ్,యోగ రత్న ఎక్కొండ ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి టీ. బాల శేఖర్, కార్యనిర్వ కార్యదర్శి ఎం. సంగీత, కోశాధికారి ఎం. భూమా గౌడ్, సంయుక్త రఘువీర్, కే. గంగాధర్, సభ్యులు టీ. జ్యోతి, రసజ్ఞ, క్రీడాకారులను అభినందించారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం...

**- కార్యవర్గ సభ్యులందరికీ గుర్తింపు కార్డులను పంపిణీ చేసిన అధ్యక్షులు ఎర్ర యాకయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ ప్రాంతంలోని వడ్డేపల్లి కమలమ్మ భవనంలో బుధవారం రోజు కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ నేపథ్యంలో కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య ఉదయం 11 గంటలకు కమిటీ సభ్యులందరికీ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యాకయ్య మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజక వర్గంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు కోసం యూనియన్లకు అతీతంగా కృషి చేయాలని ఆయన తెలియజేయడం జరిగింది .అదేవిధంగా జర్నలిస్టులకు ప్రమాద బీమా సౌకర్యానికి తనవంతుగా చేయూత అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కమిటీ సభ్యులు కోరిన విధంగా కూకట్ పల్లి లో ప్రెస్ భవన్ ఏర్పాటుకు తోడ్పాటు అందిస్తామన్నారు. అలాగే వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీని ప్రభుత్వం ప్రకటించిందని వివరించారు.కూకట్ పల్లి ప్రాంతంలోని స్థానిక రాందేవ్ ఆసుపత్రిలో జర్నలిస్ట్ లకు, వారి కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డ్స్ లో యాభై శాతం రాయితీ కల్పించడం జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ నేపథ్యంలో కమిటీ సభ్యులందరూ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశానికి హాజరై విజయవంతం చేసి నందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ కోశాధికారి పుట్టి నగేష్, జాయింట్ సెక్రెటరీ అంజిబాబు నాగుల,అడ్వైజర్ కిషోర్ చారి,మీడియా కన్వీనర్ దుర్గాప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.లక్ష్మి,ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ రవీందర్ రెడ్డి,యస్.చంద్రశేఖర్, జి.శ్రీధర్,వీనిల్ గౌడ్,ప్రభాకర్ రెడ్డి,సభ్యులు వీర శేఖర్ రెడ్డి, బి.శ్రీధర్,బాబీ కాంత్, చంద్రకాంత్, అనిల్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు...




# చిరంజీవి మోక్షజ్ఞని ఆశీర్వదించిన జనసేన నాయకులు ప్రేమ్ కుమార్...



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం లోని లా రాయల్ బ్యాంక్వెట్ హాల్ లో మోక్షజ్ఞ యశస్వి రామ్ గాడే మొదటి సంవత్సర పుట్టిన రోజు వేడుకలకు సాయి మణికంఠ ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై చిరంజీవి మోక్షజ్ఞని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన నాయకులు కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్, గడ్డం వీర, పులగం సుబ్బు, తధితరులు పాల్గొన్నారు...

# హనుమాజీపేట్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వైద్య శిబిరం...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం హనుమాజీపేట్ ప్రాథమిక పాఠశాలలో గురువారం నాడు విద్యార్థులకు వైద్య శిబిరం నిర్వహించారు. హనుమాజీపేట పిహెచ్సి వైద్యులు ఇమ్రాన్ హాజరై విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి,మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పాప, ఎంఎల్ హెచ్పి తిరుమలేష్, ఆరోగ్య కార్యకర్తలు మీనా తో పాటు ఆశ వర్కర్లు,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు,తదితరులు, పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ బీబీ పాటిల్ పర్యటన...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

జహీరాబాద్ పార్లమెంట్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ బాన్సువాడ నియోజకవర్గం నెమలి గ్రామంలోని సాయిబాబా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలునిర్వహించారు.అనంతరం నసురుల్లాబాద్ టౌన్ లోని రామాలయంలో నిర్వహించిన కుంకుమార్చన మహోత్సవంలో భాగస్వాములయ్యారు. అయిన వెంట పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పైడిమల్ లక్ష్మీనారాయణ గుప్తా, శంకర్ గౌడ్, సున్నం సాయిలు, అనుసూరి శ్రీనివాస్, అరిగే నారాయణ, తదితరులు, ఉన్నారు.

# జిల్లా బెస్ట్ టీచర్‌గా సుధారాణి..

**మేడ్చల్ జిల్లా డీఈవో విజయ కుమారి**

**హర్షం వ్యక్తం చేసిన సుధారాణి**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు గా విజ్ఞానసుధ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధా రాణి ఎంపికయ్యారు. మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారిని విజయ కుమారి ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించు కొని జిల్లా లోని ఉత్తమ ఉపాధ్యాయుల వివరాలను వెల్లడించారు. కుత్బుల్లాపూర్ మున్సి పాలిటీలోని న్యూ వివేకానంద నగర్ లో గల విజ్ఞానసుధ పాఠశాల ప్రధానోపాధ్యా యురాలుగా బాధ్యతలు నిర్వహిస్తున్న సుధారాణి బెస్ట్ టీచర్ గా గుర్తింపును పొందారు. 2003 వ సంవత్సరంలో పాఠశాలను స్థాపించి ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారు. ప్రధానో పాధ్యాయురాలు గా విధులు నిర్వహిస్తూనే పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా విద్యార్థులకు విద్యాబోధన చేశారు. 23 సంవత్సరాలుగా తాను చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఆమె జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికయింది. బెస్ట్ టీచర్ అవార్డు రావడం పట్ల సుధారాణి హర్షం వ్యక్తం చేశారు. ఇది తనకు దక్కిన అపూర్వ గౌరవం అని అన్నారు. పాఠశాల విద్యలో తాను మరింత గౌరవప్రదంగా పనిచేస్తానని వెల్లడించారు...

# " ప్రథమ పూజలు అందుకునే గణనాధుడు అందరిని చల్లగా చూడాలి

**" గణపతిని ఆరాధించడం వలన సకల శుభాలతో పాటు, అష్టైశ్వర్యాలు కలుగుతాయి - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం."**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



వినాయక నవరాత్రులు పురస్కరించుకుని ఎస్పీ నగర్ యూత్ అసోసియేషన్ అశోక్ ముదిరాజ్ ఆహ్వానం మేరకు మూసాపేట్ లోని ఎస్పీ నగర్ లో ఏర్పాటు చేసిన గణేష్ మండపానికి ముఖ్య అతిధిగా విచ్చేసి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మన సంస్కృతిలో ముఖ్యమైన మొదటి పండుగ పిల్లలు, యువత,పెద్దలు అందరు ఎంతో సంతోషంతో ఆనందంగా జరుపుకునే వినాయక చవితి అని అన్నారు. ప్రథమ పూజలు అందుకునే గణనాధుడు అందరిని చల్లగా చూడాలని, విఘ్నేశ్వరుడి దయవల్ల ప్రజలకు ఉన్న విఘ్నాలను తొలిగిపోయి ఏ పని ప్రారంభించిన విజయాలు పొందేలా ఆ భగవంతుడి ఆశీర్వాదాలు ఉండాలని అన్నారు. ఆధ్యాత్మిక ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల జస్వంత్ రావు, సాధు ప్రతాప్ రెడ్డి, తూము వినయ్, తూము సంతోష్, ప్రకాష్ ముదిరాజ్, రఘుపతి రెడ్డి, సంతోష్, చోట మొయిజ్, బాలయ్య,శ్రీధర చారి,అఖిల్, ఆనంద్, హేమంత్, రాజు, పూర్ణ చందర్, దేశాల్ మిత్ర సభ్యులు,స్థానిక నాయకులు,కాలనీ వాసులు పాల్గొన్నారు...

# అనారోగ్యంతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

**కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న**

**ఆదాబ్ హైదరాబాద్ రిపోర్టర్ యోహాన్ గుండె పోటు తో హఠాన్మరణం**

**దుఃఖంలో పత్రికా విలేకరులు**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

'ఆదాబ్ హైదరాబాద్' పత్రికలో రిపోర్టర్‌గా పనిచేస్తున్న యోహాన్ గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. ఆయన మృతి కూకట్పల్లి పత్రికా వర్గాలలో తీవ్ర విషాదాన్ని నింపింది. విషయం తెలుసుకున్న బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గాదె శివ చౌదరి, కూకట్‌పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న , సభ్యులు చింతల్‌లోని ఆయన నివాసానికి చేరుకుని ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. సిటీ టైగర్ కేబుల్ రమణ, రిపోర్టర్ యోహాన్ కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పరామర్శించారు. వారికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమకు తెలియజేయమన్నారు. రిపోర్టర్ యోహాను చాలా మంచి వ్యక్తి అని, అతని మరణం చాలా బాధాకరమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ యోహాన్ మరణం ఉమ్మడి ప్రెస్ క్లబ్ కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలోని సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, వార్తారచనలో యోహాన్ చూపిన నిబద్ధత, అంకితభావం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. యోహాన్ ఇక లేరనే విషయాన్ని జీర్ణించుకోలేక పోతున్నామని సహచరులు కన్నీటి పర్యంతమయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో అనారోగ్య కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. యోహాన్ ఆత్మకు శాంతి చేకూరాలని ఉమ్మడి ప్రెస్ క్లబ్ సభ్యులు చింత నర్సింగ్ రావు, కోటేశ్వరరావు , శ్యామ్ సుందర్, రాకేష్ పటేల్, అనిల్, రవి కుమార్, వీరన్న తదితరులున్నారు.

# క్రికెట్‌కు అమిత్ మిశ్రా గుడ్‌బై

న్యూఢిల్లీ: వెటరన్ క్రికెటర్ అమిత్ మిశ్రా అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. దాదాపు రెండు దశాబ్దాల పాటు క్రికెట్‌లో కొనసాగిన అగ్రశ్రేణి లెగ్ స్పిన్నర్ అమిత్ మిశ్రా గురువారం ఆటకు వీడ్కోలు పలికాడు. అమిత్ మిశ్రా మూడు ఫార్మాట్‌లలోనూ టీమిండియాకు ప్రాతినిథ్యం వహించాడు. కెరీర్‌లో మొత్తం 68 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో 22 టెస్టులు, 36 వన్డేలు, 10 టి20 మ్యాచ్‌లు ఉన్నాయి. ఈ క్రమంలో మొత్తం 156 వికెట్లను పడగొట్టాడు. ఇక ఐపిఎల్‌లో వివిధ జట్ల తరపున ఆడాడు.

# జెడ్‌పిహెచ్‌ఎస్ కూకట్ పల్లిలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం..

**ఉపాధ్యాయుల ను సన్మానించిన కార్పొరేటర్ రోజాదేవి రంగారావు..**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ ఆర్‌పి కాలనీ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో సెప్టెంబర్ 5 ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులందరికీ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఇందిరా తో కలసి జెడ్ పి హెచ్ ఎస్ కూకట్ పల్లి లో చదువుకున్న మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, సహా విద్యార్థులతో కలసి ఆర్ పి కాలనీ ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుగా ఉన్న ఇందిర, ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి పాల్గొని ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ సన్మానం చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ భారత దేశ మాజీ రాష్ట్రపతి, మహా విద్యావేత్త, తత్వవేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటాం.ఈ సందర్భంగా ఉపాధ్యాయుల పాత్రను స్మరించుకుంటూ, సమాజ భవిష్యత్తు నిర్మాణంలో వారు చేస్తున్న సేవలను కొనియాడారు. విద్య మాత్రమే కాదు, విలువలు, క్రమశిక్షణ, దేశభక్తి వంటి గొప్ప గుణాలను విద్యార్థుల్లో నాటేది ఉపాధ్యాయులే అని అన్నారు. ఉపాధ్యాయుల కృషి వల్లనే సమాజం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొంటూ, ఉపాధ్యాయులకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మరొక్కసారి ఉపాధ్యాయులందరికీ హృదయపూర్వక వందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి. ఇందిరా హెచ్.ఎం, రవీందర్, నరసింహ సర్, సంధ్యరాణి, గోపిక, చంద్ర రాణి, అఫ్సారా , సహా విద్యార్థులు రాజేందర్ , శ్రీనివాస్ , నరేష్, వెంగళరావు, పాల్గొన్నారు.

# అన్నింటికన్నా అన్నదానం గొప్పది

**పెద్ద మల్లారెడ్డి శ్రీశివ సాయి ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం**

టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్




బిక్కనూరు మండలంలో ని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో శ్రీ శివ సాయి ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అన్నదాత కార్యక్రమానికి తాటి దుర్గా, శ్రీనివాస్, అన్నదాన కార్యక్రమానికి ముందుకు అన్నదాత కార్యక్రమానికి ముందుకొచ్చిన శ్రీనివాస్ కు యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు, కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టెంట్ హౌస్ స్వామి, బుడ్డా లింగం, లింగంపేట స్వామి, మంద ఎల్లం రాజు, మంగలి బాబు, కిరణ్ మేస్త్రి,తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
05-09-2025


# సొంతింటి కలకై సీఐటీయూ వినూత్న కార్యక్రమం

**కార్యక్రమంలో సింగరేణి కార్మికులు భాగస్వామ్యం కావాలి**

**లాభాల ప్రకటన, మారుపేర్ల సవరణకై 15న జిఎం కార్యాలయం ఎదుట ధర్నా**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి కార్మికుల చిరకాల స్వప్నమైన సొంతింటి కల సాకారానికై సిఐటియు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మికులు భాగస్వాములు కావాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు గోపాల్, బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్ లు కోరారు. గురువారం మందమర్రి ఏరియాలోని కాసీపేట 2 గని పై యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా సొంత ఇంటి కలపై కార్మికుల అభిప్రాయాన్ని తెలుసుకోవడానికి సెప్టెంబర్ 11,12న నిర్వహించనున్న ఓటింగ్, లాభాల లాభాల ప్రకటన వాటా చెల్లింపు, మారుపేర్లు సవరణ వంటి దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కొరకు ఏరియా జిఎం కార్యాలయం ఎదుట నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, సింగరేణి కార్మికులకు సొంత ఇంటి కల నెరవేరుస్తామని సింగరేణి ఎన్నికల్లో అన్ని యూనియన్లు, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం హామీలు ఇవ్వడం జరిగిందని, గెలిచిన తర్వాత అసెంబ్లీలో మాట్లాడకుండా దాటవేస్తున్న కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేల తీరు సరికాదన్నారు. గెలిచిన సంఘం కమిటీ వేసిందని చెబుతూనే ప్రభుత్వం చేతిలో ఉందని అంటున్నారని, అసలు ఆ కమిటీ నివేదిక ఎప్పటిలోగా ఇస్తుందో, యాజమాన్యం యాజమాన్యంచే లాభాల ప్రకటన ఎప్పటిలోగా చేప్పిస్తారో మాత్రం చెప్పడం లేదని తెలిపారు. సింగరేణి కార్మికులకు యాజమాన్యం సొంతింటి కల నెరవేర్చడం వలన క్వార్టర్ల పై ఎలాంటి ఖర్చు చేయాల్సిన అవసరం ఉండదని, ప్రభుత్వానికి టాక్స్ లు కట్టడం తప్పుతుందని, 2011 లో ఒప్పందం చేసుకుని అధికారులకు అమలు చేస్తున్న అలవెన్స్ లపై ఐటి మాఫీ ఒప్పందాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉండదని, వీటివలన యాజమాన్యానికి ఆర్థికంగా లబ్ది జరుగుతుందని వివరించారు. సొంతింటి కలపై అవగాహన కల్పిస్తూ, పోరాటం చేస్తున్న తీరును జీర్ణించుకోలేని రియాజ్ అహ్మద్ లాంటి నాయకులు ఉన్న కాడి నుండి కదలకుండా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడమే తప్ప ఎలాంటి పోరాటం చేయకుండా, "మీకు యాజమాన్యం చెవిలో చెప్పిందా అని అడగడం చూస్తుంటే" యాజమాన్యాలు చెవిలో చెప్తేనే కార్మిక సంఘాలు అడుగుతాయా అనేది తెలుసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సొంతింటి కలకై చేస్తున్న పోరాటంలో గని సీనియర్ కార్మికుడు డి గోపాలకృష్ణ యూనియన్ లో చేరగా, ఆయనను కండువా కప్పి యూనియన్ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గని పిట్ కార్యదర్శి బుద్ధ సురేష్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి ధనిశెట్టి సురేష్, షిఫ్ట్ ఇంచార్జ్ నామాని సురేష్ ఆర్గనైజర్ విద్యాసాగర్, టెక్నికల్ ఇంచార్జ్ నవీన్, నాయకులు రాజ్ కుమార్, ప్రశాంత్, మనోజ్, జాకీర్,సాయికుమార్,రమేష్, నవీన్, సూరజ్,( శ్రీశైలం, రాజేష్, హరీష్,సంపత్,మనోజు లు పాల్గొన్నారు.



## జనగామ రైస్ మిల్లులపై హైకోర్టుకు లేఖ ఇవ్వనున్న ఎన్జీఓ జనార్ధన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



జిల్లాలోని పలు పారబాయిల్డ్ రైస్ మిల్లులు కాలుష్య నియంత్రణ చర్యలు పాటించకుండా నడుస్తున్నాయని ఆరోపిస్తూ, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని హైకోర్టుకు లేఖ ఇవ్వనున్నట్లు ఎన్జీఓ జనార్ధన్ రెడ్డి తెలిపారు. జిల్లాలోని 25 రైస్ మిల్లులు ఎఫ్లువెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేయకుండా గాలి, నీటి కాలుష్యానికి కారణమవుతున్నాయని ఆయన అన్నారు. మిల్లుల వల్ల వచ్చే దుర్వాసన, ధూళి కారణంగా సమీప గ్రామాల ప్రజలు, రైతులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అరుణోదయ, దేవి, హరిహర్త, రూప, లక్ష్మీ శ్రీనివాస, మహాలక్ష్మి, మహేశ్వర, మణికంఠ, శ్రీ అన్నపూర్ణ, మినాక్షి, రోహిణి, సోమేశ్వర, శ్రీదేవి, శ్రీమిత్ర, శ్రీ వెంకటేశ్వర, వీరభద్ర, శ్రీలక్ష్మీ వెంకటేశ్వర, శ్రీ అనంతారమ్మ, పీఎంఆర్, శాంతలక్ష్మి, విశ్వనాథ్, రాజా ట్రేడర్స్, శ్రీ తిరుమల, శ్రేష్ఠ, ధన్యమిత్ర మిల్లులు ఈ జాబితాలో ఉన్నాయని వివరించారు. మిల్లుల వల్ల వ్యవసాయ భూములు దెబ్బతింటున్నాయని, కాలుష్యం కారణంగా శ్వాసకోశ సమస్యలు, కంటి వ్యాధులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, మిల్లుల యాజమాన్యం కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తూ, ఇతర రాష్ట్రాల కార్మికులను ఉదయం 8 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు పనిచేయిస్తూ, వారికి ESI, PF వంటి నిబంధనలు వర్తింపజేయడం లేదని ఆరోపించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వెంటనే జోక్యం చేసుకుని, కాలుష్య నియంత్రణ బోర్డు వరంగల్ ప్రాంతీయ కార్యాలయానికి దిశానిర్దేశం చేసి, సంబంధిత మిల్లులపై కేసులు నమోదు చేయాలని లేఖలో కోరనున్నట్లు జనార్ధన్ రెడ్డి తెలిపారు.

## బాధితుల్ని ఆదుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)..



పూర్తి స్థాయి అంచనాలతో బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదన సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. 100 సంవత్సరాల్లో రానంత భారీ వరద వచ్చిందని, ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో ప్రజలను పూర్తిస్థాయిలో ఆదుకుంటామని అన్నారు. వరదల వల్ల పంట పొలాల్లోకి వచ్చిన ఇసుక మీటలు తొలగిస్తామని, వరద నష్టం పై అధికారులు అంచనా సమర్పించిన వెంటనే పంట పొలాలకు నష్టపరిహారం అందజేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.కామారెడ్డి ,నిజామాబాద్ ఇంచార్జి మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ ప్రజల కష్టాలలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నేడు కామారెడ్డిలో పర్యటిస్తున్నారని తెలిపారు.
ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ తక్కువ సమయంలో భారీ వర్షం కురవడం వల్ల ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చాయని, ప్రభుత్వం అలర్ట్ చేసిన వెంటనే అధికారులు, నాయకులు కలిసికట్టుగా పని. చేయడం వల్ల 300 పైగా ప్రజల ప్రాణాలు కాపాడ గలిగామని అన్నారు. హైవే దెబ్బ తినడం వల్ల ఇబ్బందులు పడిన ఇతర రాష్ట్రాల ప్రజలకు కూడా ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందించడం జరిగిందని అన్నారు .పిసిసి చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ వరదల సమయంలో ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ప్రజలను ఆదుకున్నామని అన్నారు. వాతావరణ పరిస్థితుల కారణంగా గతంలో రాలేకపోయామని , పోచారం, నిజం సాగర్ ప్రాజెక్టు వరద ఉధృతి ఎప్పటికప్పుడు పరిశీలించి చర్యలు చేపట్టామన్నారు.జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ మాట్లాడుతూ వరదల వల్ల కామారెడ్డి జిల్లా లో తీవ్ర నష్టం జరిగిందని , ముఖ్యమంత్రి వెంటనే అధికార యంత్రాంగం అప్రమత్తం చేసి ప్రజల కష్టాల తొలగించేందుకు చర్యలు చేపట్టారని, దీని కోసం కృషి చేసిన అధికారులకు అభినందనలు తెలిపారు.కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ వరదల సమయంలో అధికారులు బాగా పనిచేసే ప్రజల ప్రాణాల సంరక్షించుకున్నారని అన్నారు. కామారెడ్డి ప్రజలలో ఆత్మస్థైర్యం నింపేందుకు ముఖ్యమంత్రి పర్యటించడం చాలా సంతోషంగా ఉందని, ఇక్కడే సమస్యలను శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే కోరారు. వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు బ్రిడ్జి మరమ్మత్తు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఉన్నతాధికారు, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్టి 2.0తో దేశాభివృద్ధి రెట్టింపు



(మొదటి పేజీ తరువాయి)..

భారతదేశాన్ని స్వావలంబన దిశగా నడిపేందుకు తదుపరి తరం సంస్కరణలను చేపట్టడం కీలకమని ప్రధాని తెలిపారు. బుధవారం జీఎస్టి కౌన్సిల్ ఆమోదించిన సంస్కరణల వల్ల సామాన్యులకు అవసరమైన రొట్టెలు, పరాటా నుంచి, కొబ్బరినూనెలు, ఐస్ క్రీమ్ ల నుంచి టీవీల వరకూ వినియోగవస్తువుల ధరలు తగ్గుతాయి. జీవిత, ఆరోగ్య బీమాపై పన్నులు పూర్తిగా తొలగి పోతుందని పేర్కొన్నారు.

# జాతీయ విపత్తుగా పరిగణించాలి

(మొదటి పేజీ తరువాయి)..

సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, కేంద్ర ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ ఉన్నారు. ఈ సందర్భంగా వరద నష్టంగాపై ప్రాథమిక అంచన నివేదిక, వినతిపత్రం అందజేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో తెలంగాణలో పంట, ఆస్తి, ప్రాణ నష్టం జరిగిందని వివరించారు. కేంద్రం తక్షణమే సాయం అందించాలని కోరారు. ఆగస్టు 25 నుంచి 28 మధ్య తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయని వివరించారు. ప్రధానంగా కామారెడ్డి, మెదక్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో వరదలు సంభవించి భారీ నష్టం జరిగిందన్నారు. ఈ జిల్లాల్లో మౌలిక సదుపాయాలకు తీవ్రమైన నష్టం వాటిల్లిందని, రాష్ట్రంలో ఇప్పటి వరకు నమోదైన వర్షపాతం సాధారణం కంటే 25 శాతం అధికంగా ఉందని అమిత్ షా దృష్టికి తీసుకెళ్లారు. ఎనిమిది జిల్లాల్లో 65 నుంచి 95 శాతం అదనపు వర్షపాతం నమోదైందని వివరించారు. వర్షాలు కొనసాగుతూనే ఉండటంతో మనుషులతో పాటు మూగ జీవులు, పశువులు ప్రాణాలు కోల్పోయాయన్నారు. అలాగే ప్రభుత్వ, ప్రయివేట్ ఆస్తులు, పంట పొలాలకు నష్టం వాటిల్లిందన్నారు.

గతంలోనూ నిధులివ్వలే : గతంలోనూ రాష్ట్రంలో భారీ వర్షాలతో జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు కేంద్రం సహకరించలేదని గుర్తు చేశారు. గతేడాది ఖమ్మం, పరిసర జిల్లాల్లో భారీ వర్షాల కారణంగా భారీ నష్టం జరిగిందన్నారు. వరద నష్టం కింద రాష్ట్రానికి రూ.11,713 కోట్ల ఆర్థికసహాయం కోరినప్పటికీ కేంద్రం నుంచి నిధులేమీ ఇవ్వలేదని తెలిపారు. ప్రభుత్వ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోకుండా కేవలం సాధారణ నిధులే విడుదలయ్యాయని గుర్తు చేశారు. దీంతో పరిస్థితులు చక్క దిద్దడంలో, పునర్నిర్మాణంలో ఇబ్బందులు తలెత్తాయని అమిత్ షాకు వివరించారు. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని గతంలో కోరిన రూ.11,713 కోట్లతోపాటు తాజాగా ప్రాథమిక అంచనా ప్రకారం రూ.5,018 కోట్లు మొత్తం కలిపి రూ.16,732 కోట్లను కేంద్రం తక్షణమే విడుదల చేయాలని డిప్యూటీ సీఎం నేతత్వంలోని బృందం అమిత్ షాకు విజ్ఞప్తి చేసింది.
కేంద్ర బృందాలను పంపండి : 72 గంటలపాటు కురిసిన వర్షాల తీవ్రతతో రోడ్లు, రైల్వే ట్రాక్‌లు, కల్వర్టులు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు వంటి మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని కేంద్ర మంత్రి అమిత్ షాకు డిప్యూటీ సీఎం భట్టి వివ రించారు. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా సాధారణ



జీవన విధా నానికి అంతరాయం ఏర్పడిందని తెలిపారు. ఈ పరిస్థితిని జాతీయ విపత్తుగా పరిగణించాలని కేంద్ర హోం మంత్రిని కోరారు. ప్రాథమిక అంచనాల ప్రకారం ఇప్పటి వరకు రాష్ట్రంలో 22 మంది మృతి చెందారని, పాడి పశువులు చనిపోయాయని, గృహ, పంట నష్టాల గణన కొనసాగుతోందని తెలిపారు. కావున, తక్షణమే.. తెలంగాణ కు కేంద్ర బృందాలను సత్వరమే పంపాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ విజ్ఞప్తిపై అమిత్ షా సానుకూలంగా స్పందించిట్టు అధికారులు తెలిపారు. త్వరలోనే కేంద్ర ప్రభుత్వ అధికా రుల బృందాన్ని తెలంగాణకు పంపి నష్టాలను అంచనా వేయిస్తామని అమిత్ షా హామీ ఇచ్చినట్టు వెల్లడించారు.

# తెలంగాణ జాగృతి సంస్థలో చీలిక

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ జాగృతి సంస్థలో చీలిక ఏ ర్పడింది. బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ అయిన కవిత పార్టీకి, ఎంఎల్సి పదవికి రాజీనామా చేసిన 24 గంటలు తిరగకముందే ఆమెకు మరో షాక్ తగిలింది. ఆమె స్థాపించిన తెలంగాణ జాగృతి సంస్థ నిట్టనిలువునా చీలిపోయింది. అసలు జాగృతి తమదే అని, తమ వల్లనే ఇంతకాలం సంస్థ ఈ స్థాయికి ఎదిగిందని కవిత మొదటి నుంచి అత్యంత స న్నిహితంగా ఉన్నవాళ్లే ఎదురు తిరిగారు. ఈ మేరకు గురువారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ జాగృతిలో ఇంతకాలం కీలకంగా పనిచేసిన మేడే రాజీవ్ సాగర్, మఠం భిక్షపతి, రాజారాం యాదవ్, కొదారి శ్రీను సహా పలువురు ముఖ్య నేతలు ఎంఎల్సి కవితపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము కవితతో నడవడం లేదని ప్రకటించారు. తామంతా కెసిఆర్ వెంటే ఉన్నామని తేల్చిచెప్పారు. ఏళ్ల తరబడి జాగృతి కోసం పనిచేసిన తమతో కనీసం ఒక్కసారి కూడా మాట్లాడకుండా ఏకపక్షంగా కవిత తన సొంత ఎజెండాతో పనిచేస్తున్నారని మండిపడ్డారు. కవిత తీసుకున్న నిర్ణయం వల్ల తమ జీవితాలన్నీ రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్నాళ్లు తామంతా బిఆర్ఎస్‌కు అనుబంధంగా ఉన్న తెలంగాణ జాగృతిలో పని చేశామని చెప్పారు. తెలంగాణ జాగృతిపై కవితకు ఎంత హక్కు ఉందో తమకూ అంతే హక్కు ఉందని అన్నారు. అందువల్లనే తాము జాగృతి ఫోటో పెట్టుకుని మాట్లాడుతున్నామని తెలిపారు. తాము కూడా తెలంగాణ జాగృతి పేరుతోనే పని చేస్తామని, అయితే తామంతా కెసిఆర్ కోసం పని చేస్తామని వెల్లడించారు.



**కవిత వెనక ఉన్న వారికి సామాజిక న్యాయం జరిగిందా..?**

బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కోసమే తెలంగాణ జాగృతికి పని చేశామని మేడే రాజీవ్ సాగర్ తేల్చిచెప్పారు. 19 ఏండ్లు తమను అన్ని రకాల వినియోగించుకుని, ఇప్పుడు రోడ్డున పడేశారని ఎంఎల్సి కవితపై రాజీవ్ సాగర్ నిప్పులు చెరిగారు. కెసిఆర్‌కు వ్యతిరేకంగా కవిత మాట్లాడినప్పటి నుండి తాము తెలంగాణ జాగృతికి దూరం అయ్యామని తెలిపారు. కవిత లేఖ రాసినప్పటి నుండే కెసిఆర్‌కు ఆమె వ్యతిరేకం అయ్యారని, అప్పటి నుండే తాము జాగృతిని దూరం పెట్టామని చెప్పారు. జాగృతి నాయకులం ఎప్పుడూ కెసిఆర్ కోసమే పని చేస్తామని కెసిఆర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. కవిత తీసుకున్న నిర్ణయాల వల్ల జాగృతి కోసం పని చేసిన ఎంతో మంది జీవితాలు ఏం అవ్వాలి..? అని ప్రశ్నించారు. 19 సంవత్సరాలు పని చేసిన వారి రాజకీయ భవిష్యత్తు ఏం కావాలి..? అని అడిగారు. కవిత సామాజిక న్యాయం అని అంటున్నారు.. ఆమెకు 2 సార్లు ఎంపీగా, 2 సార్లు ఎంఎల్సి అవకాశాలు వచ్చాయని, కానీ కవిత వెనక ఉన్న వారికి సామాజిక న్యాయం జరిగిందా..? అని నిలదీశారు. తాము బిఆర్ఎస్ కోసం పని చేసే తెలంగాణ జాగృతి నాయకులం అని రాజీవ్ సాగర్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా కెసిఆర్ కోసం, తెలంగాణ ప్రజల కోసం పని చేస్తామని తేల్చిచెప్పారు. కెసిఆర్ తీసుకునే ప్రతి నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్నారు. కెసిఆర్ కోసం, బిఆర్ఎస్ పార్టీ కోసం పని చేసే తెలంగాణ జాగృతి.. ఇప్పుడు ఎవరి కోసం పనిచేస్తున్నారు..ఎవరి ఆశయం కోసం పనిచేస్తున్నారు? అని కవితను మేడే రాజీవ్ సాగర్ నిలదీశారు.

**కెసిఆర్ ఉన్నారు కాబట్టే మేము జాగృతికి పని చేశాం**

ఇన్నాళ్లు కవితను కుర్చీపై ఉంచి తాము కింద ఉండి పని చేశామని, ఆమె ఏ పిలుపు ఇచ్చినా రాత్రింబవళ్లు సక్సెస్ చేశామని మేడే రాజీవ్ సాగర్ అన్నారు. కెసిఆర్ ఉన్నారు కాబట్టే తామంతా తెలంగాణ జాగృతికి పని చేశామని తెలిపారు. ఆమె చెప్పిన ప్రతి పనిని చేసుకుంటూ ముందుకు వెళ్లిన తమను ఎందుకు పట్టించుకోవడం లేదని అడిగారు.కవిత మాటను నమ్మి ఆమె వెంట 18 ఏళ్లుగా అనేక మంది నడిచారని, వారందరి జీవితాలు ఏం కావాలని ప్రశ్నించారు. మఠం భిక్షపతి మాట్లాడుతూ.. 18 ఏళ్లుగా కవితతో ప్రయాణం చేసిన తాము ఇవాళ బరువెక్కిన గుండెలతో మాట్లాడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాక్షసపాలన సాగుతోందని మండిపడ్డారు. ఈ పాలన పోయి మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్న సందర్భంలో కెసిఆర్ వెన్నంటే ఉంటూ ఉద్యమాలు చేయాల్సిన కవిత.. కాంగ్రెస్, బిజెపికి ఊతమిచ్చేలా వ్యవహరిస్తున్న ఆమె తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. అనేక సందర్భాల్లో పస్తులుండి ఆమె చెప్పిన పనులు చేశామని కానీ, ఇప్పుడు తమకు సమాచారం ఇవ్వకుండానే సొంత ఎజెండాతో నిర్ణయాలు తీసుకుంటున్నారని మండిపడ్డారు. ఏనాడైనా తమ బాగోగులు కనుకున్నారా..? అని కవితను నిలదీశారు. ఇప్పటికీ అనేక మంది తెలంగాణ జాగృతి నేతలు ఇళ్లలో పూట గడిచే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేనా ఆమె తమకు ఇచ్చే గుర్తింపు..? అని ప్రశ్నించారు.కవిత వెంట తీసుకువెళ్తున్నది తెలంగాణ జాగృతి కాదు అని, అది కాంగ్రెస్ జాగృతి అని ఆరోపించారు. ఈ వేదికపై ఉన్నదే అసలైన తెలంగాణ జాగృతి అని పేర్కొన్నారు. కవిత చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని కవిత వ్యాఖ్యలు చేస్తే కవితపై ఎలాంటి విమర్శలు చేయవద్దని ఆమె తమ ఇంటి ఆడబిడ్డ అని శ్రేణులకు హరీష్ రావు చెప్పారని, అందుకు తానే సజీవ సాక్ష్యం అని చెప్పారు.

హరీష్ రావు పార్టీని లాక్కోవాలని చూస్తున్నారని కవిత అంటున్నారని, కానీ ఆయన మాత్రం మనమంతా కెసిఆర్ కోసమే పని చేయాలని కార్యకర్తలందరికీ అనేక సందర్భాల్లో చెప్పారని తెలిపారు. హరీష్ రావు విశ్రాంతి లేకుండా పని చేస్తున్నారని, నాలుగు నెలల క్రితం కవితనే ఓ మీడియాతో చెప్పారని గుర్తు చేశారు. అంటే నాలుగు నెలల క్రితం చెప్పిన మాటలు అబద్ధమా.. లేక తాజాగా చేసిన వ్యాఖ్యలు అబద్ధమా..? అని ప్రశ్నించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
05-09-2025



# ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు ఆర్థిక సాయమివ్వండి

**ఎఫ్‌ఆర్‌బీఎం పరిధిని నుంచి తొలగించాలి**

**కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి**



న్యూఢిల్లీ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు ఆర్థిక సాయం అందించాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యా నాణ్యత, పిల్లల పోషకాహారం అందించే లక్ష్యంతో ఈ స్కూల్స్ ను ప్రవేశ పెట్టినట్టు తెలిపారు. ఈ మేరకు గురువారం నాడిక్కడ కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను.. ఆమె కార్యాలయంలో కలిసి విజ్ఞప్తులు అందజేశారు. ఈ భేటిలో డిప్యూటీ సీఎంతో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, ప్రాయోజిత పథకాల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు. దాదాపు అరగంట పాటు సాగిన ఈ భేటీలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, లోన్‌ల రీస్ట్రక్చర్, విద్యా సంస్థలకు కేంద్ర సాయం, ఇతర అంశాలపై చర్చించారు. తెలంగాణ చేపట్టిన కుల గణన సర్వేలో 56.33 శాతం బీసీలు, 17.43 శాతం ఎస్సీ, 10.45 శాతం ఎస్టీలు ఉన్నట్టు తేలిందని వివరించారు. అయితే విద్యా, పోషకాహార రంగాల లో ఫలితాలు తక్కువగా ఉన్నాయని ఈ అసమానతలు తరతరాలుగా పేదరికాన్ని రూపుమాపనివ్వడంలేదన్నారు. ఈ అంతరాలను పరిష్కరించడానికే.. తెలంగాణ ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ విధానాన్ని రూపొందించిందని వివరించారు. ఈ సమగ్ర విద్యా విధానం కోసం రూ.30 వేల కోట్లు అంచనా వ్యయంగా ఉందన్నారు. ఇందులో 105 క్యాంపస్‌ల నిర్మాణానికి రూ.21 వేల కోట్లు, విద్యా రంగంలో అనుబంధ పెట్టుబడులకు రూ.9,000 కోట్లు అంచనా వేసినట్టు తెలిపారు. ఒక్కో స్కూల్‌లో 5 నుంచి12 తరగతుల వరకు దాదాపు 2,560 మంది విద్యార్థులుంటారని చెప్పారు. దాదాపు 2.7 లక్షల మంది విద్యార్థులు ప్రత్యక్షంగా లబ్ది పొందుతారని, ఇదే సందర్భంలో దాదాపు 5,250 పొరుగు ప్రభుత్వ పాఠశాలలకు మద్దతు ఇచ్చే కేంద్రాలుగా పనిచేస్తాయన్నారు. అందువల్ల ఈ స్కూల్స్ ను ఎఫ్‌ఆర్‌బీఎం పరిమితుల నుంచి మినహాయింపును ఇస్తే.. నిధుల సమీకరణకు మార్గం సగమం అవుతుందని విజ్ఞప్తి చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని కూడా అందించాలని కోరారు.

**లోన్లను రీస్ట్రక్చర్ చేయండి**

గత బీఆర్ఎస్ సర్కార్ హయాంలో చేసిన అప్పులకు సంబంధించిన లోన్లను రీస్ట్రక్చర్ చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ను కోరినట్టు డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. భేటి అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా అధిక వడ్డీతో తీసుకున్న రుణాల పరిమితిని సడలించాలని కోరినట్టు చెప్పారు. ఇందుకోసం లోన్ రీస్ట్రక్చరింగ్ చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. అలాగే రాష్ట్రంలో పామాయిల్ పెద్ద మొత్తంలో సాగువుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో దిగుమతి సుంకం సమస్యగా మారిందన్నారు. పామాయిల్ గెలలకు టన్నుకు రూ. 25 వేల కనీస మద్దతు ధర కల్పించేలా దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని మంత్రి కోరినట్టు చెప్పారు. తద్వారా రాష్ట్రంలో పామాయిల్ సాగు పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని వివరించారు.

## ఎలాంటి సేఫ్టీ లేకుండానే

# ఫంక్షన్ హాల్ నిర్మాణం..!

టైమ్స్ ఆఫ్ వార్త – ఇబ్రహీంపట్నం ప్రతినిధి



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలంలోని సత్తి తండ గ్రామపంచాయతీ పరిధి లోయపల్లిలో నిర్మాణానికి సంబంధించిన భద్రతా నియమాలను ఉల్లంఘిస్తూ..భారీ షెడ్ ను నిర్మించారు. నిబంధనలకు నీళ్లు వదిలేస్తూ అధికారులు ఇష్టరాజ్యంగా అనుమతులు ఇస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుమారు 500 మంది సామర్థ్యం గల ఈ భారీ షెడ్ కు ప్రాథమికంగా అగ్నిమాపక శాఖ నుండి అనుమతులు తెచ్చుకున్నా,ఆక్యుఫెన్సీ ఎన్ఓసి లేదని ఫైర్ సేఫ్టీ అధికారులు చెప్తున్నారు. సెట్ బ్యాక్, పార్కింగ్ స్థలాలు ఉండాల్సినంత పరిమితిలో లేవని తెలిసినా,అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై అధికారుల అలసత్వంవల్ల ప్రజాధనాన్ని లూటీ చేయడమే అవుతుందని, సంబంధిత అధికారులు మేల్కొని కఠిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## బాలాపూర్ వినాయకుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు

**టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్...**

**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త – ఇబ్రహీంపట్నం ప్రతినిధి



బాలాపూర్ లో బుధవారం ఎంతో అంగరంగ వైభవంగా నెలకొన్న గణనాదున్ని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమం లో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు, చల్లా నర్సింహా రెడ్డి, శివసేనా రెడ్డి, బడంగ్పేట్ మున్సిపల్ మాజీ చైర్మన్ చిగురింత పారిజాత నర్సింహా రెడ్డి పాల్గొని మహాదేవ దేవునికి పూజా కార్యక్రమం నిర్వహించారు. మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ, ఈ వినాయక చవితి పండగను ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినాయక నిమజ్జనం చేసుకోవాలని తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమంలో ప్రజలు తండోపతండాలుగా పాల్గొన్నారు.

## ఏక దంతునికి ప్రత్యేక పూజలు

**నిర్వహించిన శ్రీలత శ్రీనివాస్ దంపతులు....**

**రేణుకా ఎల్లమ్మ తల్లి ఆధ్వర్యంలో అన్నదానం....**



టైమ్స్ ఆఫ్ వార్త – ఇబ్రహీంపట్నం ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని యాచారం మండలం మల్కిజ్ గూడ గ్రామం లో వరికుప్పల శ్రీలత శ్రీనివాస్ దంపతులు శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి గుడి సభ్యులు నెలకొల్పిన వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ దంపతులు మాట్లాడుతూ, ఆ వక్రతుండ వినాయకుని ఆశీస్సులు అందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరు అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, వర్ధిల్లాలని సకల సౌభాగ్యలు అందజేయాలన్నారు. శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల శ్రీశైలం, శ్రీనివాస్, కృష్ణ,మల్లేష్,మల్లేష్. శివ, యాదయ్య,సిహెచ్ నాగరాజు, నాగిళ్ల డబల్, కృష్ణ,వరికుప్పల వెంకటేష్, జంగయ్య,మధు,మంత్రి సాయి, సతీష్, శివ,సిద్దు, చంద్రశేఖర్, గోవర్ధన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మారమ్మ

**తీజ్ పండుగ ఉత్సవాల్లో పాల్గొన్న సీపీఎం పార్టీ**

**రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ..**

టైమ్స్ ఆఫ్ వార్త – ఇబ్రహీంపట్నం ప్రతినిధి



రంగారెడ్డి జిల్లా మంచాల మండలం చెన్నారెడ్డి గూడ గ్రామంలో గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మారమ్మ దేవతల గుడి నిర్మాణం చేపట్టి తీజ్ పండుగ జరుపుకుంటున్న సందర్భంలో ప్రతి ఇంట్లో అట్టహాసంగా పకృతిని పూజించే గిరిజనులు పండుగ జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాయకులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాష్ట్రసీనియర్ నాయకులు డిజి రాము లు, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శులు వెంకటేష్, రమేష్, సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, మంచాల మండల కార్యదర్శి రావుల జంగయ్య, మండల కార్యదర్శి సభ్యులు రత్నావత్ స్వామి గ్రామ సీనియర్ నాయకులు పగడాల వెంకటేష్,జెనిగె పాండు కార్యదర్శులు బెల్లి పాండు, అంతటి చంద్రయ్య కే సురేష్,ఆర్ మోతిలాల్, పగడాల కృష్ణ,పగడాల జంగయ్య,పిడుగు జంగయ్య,రామావత్ కిషన్, కాట్రుత్ రవి, గ్యార యాదయ్య,రత్నావత్ బిచ్చ నాయక్ కాట్రోత్ శంకర్ నాయక్,రామావత్ గుండు నాయక్,కాట్రోతు పాండు నాయక్ సిపిఎం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఒక్కరోజు కూడా

# ఎస్ఎల్‌బిసి ఆలస్యం కావొద్దు



హైదరాబాద్ : ఎస్ఎల్ బీసీ పనుల పునరుద్ధరణ వెంటనే ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆ దేశించారు. ఒక్క రోజు కూడా ఆలస్యం కా వడానికి వీలు లేదని చెప్పారు. ఈ టన్నెల్ ప్రా జెక్ట్ ఫ్లోరోసిస్ పీడిత నల్గొండ జిల్లాకే కాకుం డా తెలంగాణకుఅత్యంత కీలకమని, అందుకే ప్రణాళిక ప్రకారం అత్యంత నైపుణ్యం తో ఈ పనులు చేపట్టాలని సూచించారు.ప్రపంచ స్థాయి అత్యాధునిక సాంకేతిక నైపుణ్యం తో పనులు చేపట్టాలని నిర్ణయించారు. గతం లో జరిగిన తప్పులు, లోటు పాట్లు పునరావృతం కాకుండా పక్కద్బందీగా అత్యంత భద్రంగా రక్షణ చర్యలు చేపట్టి ముందుకు సాగాలని చెప్పారు. అనుభవం ఉన్న ఆర్మీ అధికారుల సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించారు. సర్వే తో పాటు పనులు పూర్తి అయ్యేంత వరకు ఆయా రంగాల్లో నిష్ణాతులైన అన్ని ఏజెన్సీల సలహాలు సూచనలతో, వారి భాగస్వామ్యం తో యుద్ధ ప్రాతిపదికన పనులు కొనసాగించాలని అదేశించారు. గురువారం సీఎం నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. నీటిపారుదల శాఖ ప్రధాన కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, సలహాదారులు అదిత్యా దాస్ నాద్, ఇండియన్ ఆర్మీ రిటైర్డ్ ఇంజనీర్ ఇన్చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ హర్ పాల్ సింగ్, స్పెషల్ సెక్రటరీ, ఇండియన్ ఆర్మీ కల్నల్ పరీక్షిత్ మెహరా, ఇఎన్‌సిలు అంజత్ హుస్సేన్, ఎన్‌జిఆర్ఐ డైరెక్టర్ ప్రకాశ్ కుమార్, చీఫ్ సైంటిస్ట్ హెచ్‌వీఎస్ సత్యనారాయణ, జీఎస్ఐ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ కేవీ మారుతి, డైరెక్టర్ శైలేంద్ర కుమర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్ లో దేశ విదేశాల్లో చేపట్టే టన్నెల్ ప్రాజెక్ట్ లకు ఆదర్శంగా ఉండేలా ఎస్ఎల్‌బీసీ నిర్మాణం పూర్తి చేయాలని, ఇదొక కేస్ స్టడీ గా ఉండాలన్నారు. ప్రభుత్వం తరపున అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తుందని హామినిచ్చారు. వెంటనే అటవీ శాఖ, ఇంధన శాఖ ఇరిగేషన్ విభాగంతో సమన్వయం చేసుకోవాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి అదేశించారు. ఎస్ఎల్‌బీసీ పునరుద్ధరణ పనులకు అవసరమైన అన్ని అనుమతులు, నిర్ణయాలు తీసుకునేందుకు ఈ నెల 15 లోగా కేబినెట్ సమావేశం ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ని ఆదేశించారు. వెంటనే సంబంధిత విభాగాల అధికారుల స్థాయి సమావేశం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక్క సమావేశం లోనే అన్ని సమస్యలకు పరిష్కారం జరగాలని ఆదేశించారు. అటవీ శాఖ అనుమతులపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎస్ఎల్ బీసీ పనులకు నిరంతరాయం గా విద్యుత్ సరఫరా జరగాలని, సొరంగం తవ్వకం లో సింగరేణి నిపుణుల సేవలను వినియోగించుకోవాలని ఆదేశించారు.ఎస్ఎల్ బీసీ ఏళ్లకేళ్లుగా తెలంగాణ ప్రజలు ఎదురు చూస్తున్న కలల ప్రాజెక్ట్‌కు ఎలాంటి ఖర్చు లేకుండా గ్రావిటీ ద్వారా నీళ్లు ఇవ్వడానికి ఎస్ఎల్‌బిసి లో అవకాశం ఉందన్నారు. 2027 డిసెంబరు 9 లోగా ఎస్ఎల్ బీసీ ని పూర్తి చేయాలని, 2027 డిసెంబర్ 9 న తెలంగాణ ప్రజలకు అంకితం చేయాలని సీఎం గడువు నిర్ణయించారు. గడువు లోగా పనులు పూర్తి చేసేందుకు ప్రతి మూడు నెలల ప్లానింగ్ సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. సొరంగం పనులను వేగంగా పూర్తి చేసేందుకు కాంట్రాక్టు సంస్థ జేపి అసోసియేట్స్ అన్ని పరికరాలను సిద్ధం చేసుకోవాలని, కాంట్రాక్టు సంస్థ ఒక్క రోజు పనులు ఆలస్యం చేసినా సహించేది లేదని సీఎం అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఎస్ఎల్ బీసీ పూర్తి కావాలని, పనులు జాప్యం జరగకూడదన్నారు. సొరంగానికి రెండు వైపుల నుంచి పనులు చేపట్టాలని, అందుకు అవసరమైన యంత్ర పరికరాల తో పాటు సరిపడేంత మంది నిపుణులు, కార్మికులను రంగం లోకి దింపాలని సూచించారు. ఎస్ఎల్ బీసీ పనులకు గ్రీన్ ఛానల్‌లో నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. మొత్తం 44 కిలోమీటర్ల సొరంగమార్గానికి గాను ఇప్పటికే 35 కిలో మీటర్ల సొరంగం తవ్వడం పూర్తి అయ్యిందని మిగిలిన తొమ్మిది కిలోమీటర్ల సొరంగ మార్గం తవ్వడానికి గాను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించ బోతున్నట్లు ఈ సందర్భంగా పరీక్షిత్ మెహ్రా వివరించారు. ప్రతి నెల 178 మీటర్ల సొరంగం తవ్వడం లక్ష్యంగా పెట్టుకుని జనవరి 2028 నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు ప్రపంచంలో అత్యాధునిక సాంకేతికతో కూడిన హెలీ–బోర్న్ సర్వే నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారు. నేషనల్ జియో ఫిజికల్ రీసెర్చ్ ఇనిస్ట్యూట్ (ఎన్‌జిఆర్ఐ) ద్వారా ఈ సర్వే నిర్వహించాలని నిర్ణయించారు. దీంతో సొరంగం తవ్వకాల సమయంలో ముందుగానే ప్రమాదాలను పసిగట్టే వీలుంటుందని సిఎం అన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066